వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 7, అక్టోబర్ 2024 | 16 పేజీలు



## ఉద్యమకారులకు అండగా ఉంటా



16లో.. ఎమ్మెల్సీ ప్రొ. కోదండరామ్

# ఈ నిర్లక్ష్యం ఏంది..?

- చెత్త కాల్చేస్తున్నారు... కాలుష్యం పెంచేస్తున్నారు...
- చెత్త శుద్ధిపై చిత్తశుద్ధిలేని పంచాయతి అధికారులు...
- గ్రామ పంచాయితిలకి ప్రత్యేక అధికారులు ఉన్నట్టా...లేనట్టా...?
- చెత్త శుద్ధి కేంద్రాల నిర్వహణ గాలికి వదిలేసారా... అంటున్న ప్రజల ప్రశ్నకి సమాధానం చెప్పగలరా...?
- సేకరించిన చెత్తను తగలబెడుతుంటే జిల్లా అధికార యంత్రాంగం నిద్రపోతుందా ...?
- ఫోటోలకి ఫోజులుతోనే అధికారులు సరిపెడుతున్నారని పబ్లిక్ ఫైర్...?



2 లో..

ములుగు జిల్లా/గోవిందరావుపేట, ప్రభాతవార్త: ములుగు జిల్లాలో 174 గ్రామపంచాయతిలు ఉంటే వాటిలో సింహభాగంలో డంపింగ్ యార్డుల నిర్వహణ పూర్తిగా పడకేసిందని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి.గత ప్రభుత్వంలో కొందరు తాము ఆడిందే ఆటగా... పాడిందే పాటగా సాగింది. వారి విధి నిర్వహణ తీరు నేటికీ అలానే కొనసాగుతుంది.ప్రభుత్వం మారిన అధికారుల పనితీరు మారలేదనడానికి నిదర్శనంగా ములుగు జిల్లాలో కొందరు పంచాయతి అధికారుల తీరు స్పష్టంగా కనబడుతోంది.



# పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ

8లో..

- జిల్లాలో పెరుగుతున్న మహిళా ఓటర్ల శాతం
- జిల్లాలో 487 గ్రామపంచాయతీలు, 4056వార్డులు
- మొత్తం ఓటర్లు 5,52,192...ఓటర్ల తుదిజాబితా సిద్ధం

మహబూబాబాద్, అక్టోబర్ 6, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణంలో ఎన్నికల అధికారులు ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. గతంతో పోల్చుకుంటే ఈసారి జిల్లాలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. జిల్లాలో మొత్తం 487గ్రామ పంచాయతీలు, 4056వార్డులు...

# విహారయాత్రలో విషాదం



### కొంగాల జలపాతంలో పడి యువకుడి మృతి

వాజేడు, ములుగు జిల్లా, ప్రభాతవార్త : అనుమతి లేని జలపాతానికి వెళ్లి మృత్యువు ఒడిలోకి వెళ్లిన విద్యార్థి పోలీసుల హెచ్చరికలు భేఖాతరు చేస్తున్న పర్యాటకులు మండల పరిధిలోని కొంగాల జలపాతంలో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ తెలిపిన వివరాల ప్రకారం గోదావరి ఖనికు చెందిన బండారి అభినవ్ (19) హైదరాబాద్‌లోని ఘట్కేసరి అనురాగ్ యూనివర్సిటీలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతూ స్నేహితులతో కలిసి ఆదివారం తెల్లవారుజామున మండలంలోని జలపాతాలు చూడాలని అనుమతి లేదని తెలిసి తెల్లవారక ముందే కొంగాల గ్రామానికి చేరుకొని విఫాల్స్‌గా పిలువబడే కొంగాల జలపాతానికి వెళ్లి స్నానాలు చేస్తూ దురదృష్టవశాత్తు అభినవ్ మునిగి గల్లంతయ్యాడు.

16లో..



# గ్రేటర్ నగరంలో అక్రమ నిర్మాణాల జోరు

పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త : 'నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు' అన్న విధంగా తయారైంది. జిడబ్ల్యుఎంసిలోని పట్టణ ప్రణాళిక విభాగం పరిస్థితి, గ్రేటర్ పరిధిలో అక్రమ, అనధికార, అదనపు అంతస్తుల నిర్మాణాలు కొంతమంది స్థానిక కార్పొరేటర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారుల అండదండలతో జోరుగా సాగుతున్నాయి. ఆ భవనాల్లో పార్కింగ్ సదుపాయం, సెట్‌బ్యాక్ లేకపోయినా పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

9లో..

- బల్దియాలో పట్టణ ప్రణాళిక విభాగం అస్తవ్యస్తం
- అనుమతులు ఒకలా... నిర్మాణాలు మరోలా..
- నిర్మాణాల్లో స్థానిక కార్పొరేటర్లు, టిపిఓలదే హవా
- అధికారుల నుంచి సిబ్బంది వరకు మాముళ్ల జోరు
- ఎవరి వాటాలు వారివే.. పట్టించుకోని బల్దియా పెద్దలు
- టిఎస్‌బిపాస్ నిబంధనలకు తూట్లు
- కదలని దస్త్రాలు, అనుమతులకు తప్పని ఇక్కట్లు

# ఈ నిర్లక్ష్యం ఏంది...?







**మొదటిపేజీ తరువాయి**

లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన సేగ్రిగేషన్ షెడ్ల నిర్వహణను నిర్లక్ష్యంగా వదిలేసిన వైనంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిర్వహణ లేక పిచ్చి మొక్కలతో దోస్తీ చేస్తున్న సేగ్రిగేషన్ షెడ్లు గ్రామ పంచాయతి అధికారుల పని తీరుకు అద్దం పడుతోంది. ఈ సంఘటనకు చిన్న ఉదాహరణ గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామపంచాయతి పరిధిలో సేగ్రిగేషన్ షెడ్ నిర్వహణ ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుంది.

**కాంపోస్టు తయారీపై అధికారులు పిట్ట కథలు చెబుతున్నారా ...?**

గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామపంచాయతీ సేగ్రిగేషన్ షెడ్ నిర్వహణ పూర్తిగా మర్చిపోయారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. చల్వాయి గ్రామపంచాయతీ పరిధి గౌరారం చెరువు పక్కనే ఉన్న సేగ్రిగేషన్ షెడ్ దగ్గర ప్లాస్టిక్, గాజు వ్యర్థాలను కాల్చేస్తూ సమీపంలో ఉన్న చెరువులో నీటిని కూడా కలుషితం చేస్తున్నారు. చెత్త నిర్వహణ సంగతి పక్కన పెడితే చెత్తను కాలబెట్టడం వలన పర్యావరణంలో కాలుష్యం పెరిగిపోయి ప్రజలకు కొత్త రకం ఆరోగ్య సమస్యలు పుట్టుకొస్తున్నాయి. పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో,గత ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా 2 లక్షల 50 వేల రూపాయల నిధులతో సేగ్రిగేషన్ షెడ్ల నిర్మాణాలను చేపట్టింది. గ్రామ పంచాయతీల్లో డంపింగ్‌యార్డులకు అనుసంధానంగా కంపోస్టు షెడ్లు నిర్మించారు. సేగ్రిగేషన్ షెడ్లను ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించినా వాటి నిర్వహణ బాధ్యత మాత్రం గ్రామపంచాయతీదే... చెత్తను సేకరించడానికి ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్ ఉంది. ఇంటింటికి తిరిగి సేకరించి వేరుచేసిన చెత్తతో సెగ్రిగేషన్ షెడ్లలో సేంద్రియ ఎరువు తయారు చేయడమే సేగ్రిగేషన్ షెడ్ల నిర్మాణం యొక్క పూర్తి లక్ష్యం.ములుగు జిల్లాలో ఉన్న 174 గ్రామపంచాయతీలలో సేగ్రిగేషన్ షెడ్ నిర్వహణ సక్రమంగా ఉన్నవి పది లోపే. ములుగు జిల్లాలో ఉన్నా గ్రామ పంచాయతీల పరిధిలో ప్రతీ ఇంటి నుంచి ట్రాక్టర్ల ద్వారా సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుల వద్ద తడి, పొడి చెత్తలను రెండు వేర్వేరుగా వేరు చేయాల్సి ఉండగా క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో వలన పూర్తిస్థాయి ఆచరణలో అమలు కావడంలేదు.ప్లాస్టిక్, అట్టలు, సీసాలు వంటివి వేరు చేయడంలేదు. కొన్ని గ్రామపంచాయతీలలో కాంపోస్టు తయారీ బెడ్లలో అలంకారప్రాయంగా కొంత కాంపోస్టు నిల్వ ఉంచి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శుల ఈ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. రోజు చెత్తను వేరుచేసి ఎరువు తయారు చేయాలంటే సుమారు 45రోజుల పైగా సమయం పడుతుంది.ఎరువు తయారీని అదనపు భారంగా భావించి చెత్తను డంపింగ్ యార్డులోనే కాలబెడుతూన్నారు. ఉన్నతాధికారులు ఈ అంశంపై దృష్టి సారిస్తే జిల్లాలో సేగ్రిగేషన్ షెడ్ నిర్వహణ సక్రమంగా జరుగుతుందని ప్రజలు అంటున్నారు.

**చెత్త తగలబడుతుండడంతో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలు...**

జిల్లాలోని అన్ని పంచాయతీల్లో సేగ్రిగేషన్ షెడ్లు నిరుపయోగంగా మారిన నేపథ్యంలో గ్రామ శివార్లకు చెత్తను తరలిస్తున్నారు. చెత్త రోజురోజుకూ పెరిగిపోతుండడంతో ఇక స్థలం లేకపోవడంతో సిబ్బంది గత్యంతరం లేక వాటిని తగలబెడుతున్నారు. వ్యర్థ పదార్థాలు కాల్చివేస్తుండడంతో ప్లాస్టిక్ తదితర వస్తువులు కూడా తగులబడి వాతావరణంలోకి విషవాయువులు చేరుతున్నాయి. ప్రజలకు అర్థం కావడం లేదు కానీ వాతావరణం కలుషితం అవుతుండడంతో గ్రామ ప్రాంతాల్లో నూతన ఆరోగ్య సమస్యలు పుట్టుకొస్తున్నాయి. పలు రకాల చర్మవ్యాధులతో పాటు ఊపిరితిత్తుల ఆరోగ్యం దెబ్బతినడం దరిమిలా కిడ్నీ సమస్యలు పుట్టుకొస్తున్నాయి. చెత్త సమర్థ నిర్వహణ జరిగితే తగలబెట్టాల్సిన అవసరం రాదు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నో ప్రభుత్వాలు మారినా పంచాయతీలలో తడిచెత్త పొడిచెత్త నిర్వహణ పూర్తిగా చేయక డంపింగ్ యార్డులలో చెత్తను తగలబెట్టడం అందరూ తలదించుకోవాల్సిన విషయమే.ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా సేగ్రిగేషన్ సమర్థ నిర్వహణ ద్వారానే ఈ సమస్యలకు చెక్ పెట్టగలమని నిపుణులు అంటున్నారు.అయితే జిల్లా అధికారులు ఎన్ని ప్రణాళికలు రూపొందించి అమలు చేసినా గ్రామస్థాయిలో అధికారుల భాగస్వామ్యం లేనిదే అవి విజయవంతం కావని అందరికీ తెలిసిందే.. చెత్త నిర్వహణపై ప్రభుత్వాలకు ఎంత బాధ్యత ఉందో గ్రామ అధికారులకు కూడా అంతే బాధ్యత ఉంది.గ్రామస్థాయి అధికారులు తమ బాధ్యతను గుర్తించకపోతే భవిష్యత్తులో కూడా సమర్థ చెత్త నిర్వహణ జరగదని, తద్వారా ఆరోగ్య సమస్యలు కూడా తగ్గేది ఉండదని నిపుణులు స్పష్టం చేస్తుండడం గమనార్హం.

**తడిచెత్త,పొడిచెత్త వేరు చేయకపోతే చర్యలు తీసుకుంటాం.**

జవహర్ రెడ్డి,చల్వాయి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ గోవిందరావుపేట. ఎంపీడీవో,గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఐనా జవహర్ రెడ్డిని తడిచెత్త,పొడిచెత్త వేరు చేస్తున్నారా లేదా అని, సేగ్రిగేషన్ షెడ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులపై వివరణ కొరకుచరవాణిలో సంప్రదించగా తడిచెత్త, పొడిచెత్త ను వారానికి రెండు మూడు సార్లు వేరు చేస్తున్నారని, ఒకవేళ వేరు చేయకపోతే వారిపై చర్యలు తీసుకుంటామని, సోమవారం గ్రీవెన్స్ అనంతరం సేగ్రిగేషన్ షెడ్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తామని తెలియజేశారు.

# శృతిమించిన గ్రామీణ వైద్యం

**-వైద్యం వికటించి మహిళ మృతి**

**-మూడురోజుల చికిత్సలు అందించిన గ్రామీన వైద్యుడు**



**చర్ల ప్రభాతవార్త:**

చర్ల మండల కేంద్రంలోని ఓ గ్రామీన వైద్యుడి దగ్గరకు జ్వరంతో ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిర గ్రామానికి కణితి గంగోత్రి(20)(గంగా భవాణీ) జ్వరం రావడంతో వైద్య చికిత్సల కోసం చర్ల మండల కేంద్రంలోని ఓ గ్రామీన వైద్యుడి దగ్గరకు చికిత్స కోసం వచ్చింది. వైద్య పరీక్షలు నిర్వహించి ఆ గ్రామీణ వైద్యుడు డెంగీ పాజిటీవ్‌గా నిర్ధారించి గత మూడు రోజులుగా వైద్య చికిత్సలు అందిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం వైద్యం వికటించి ఆమె మృతి చెందింది. మృతురాలి భర్త ది భూపాలపల్లి జిల్లా కాటరం మండలం మత్తారం గ్రామం కగా గత కొంతకాలంగా భార్య స్వగ్రామం అయిన ఎదిరలో వ్యవసాయం చేసుకుంటు జీవనాన్ని గడుపుతున్నారు. భార్య వైద్యం వికటించే మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించినట్లు తెలిసింది. కాగా మృతికి గల కారణాలు వైద్యశాఖ అధికారులు శాఖ పరమైన విచారణ చేస్తే విషయాలు వెలుగులోకి రానుంది.

# ఆ గ్రామానికి ఏమైంది...?

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:**

భద్రాచలం పట్టణానికి కూతవేటు దూరంలో గల ముంపు మండలం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిసిన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక గ్రామంలో గత రెండు మూడు నెలలుగా మారణకాండ మారు మ్రోగుతుంది. వరుస మరణాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. చావు డబ్బులతో వీధులన్నీ మారు మ్రోగుతున్నాయి. ఒక వీధిలో ఒకరు మరణించి వారం తిరగకముందే మరొకరు మృత్యువాత పడుతున్నారు. మరణించిన వారు మంచాన పడిన వృద్ధులు కాదు. ఇంటి దగ్గర నుంచి కుటుంబ సభ్యులకు టాటా చెప్పి పనులకు, వివిధ ఉద్యోగాలకు వెళ్లినవారు శవమై తిరిగి వస్తున్నారు. క్షణిక ఆవేశంలో యువకులు పురుగుల మందులు సేవించడం, ఉరి వేసుకుని మరణించడం, పనులకు వెళ్ళినవారు విద్యుత్ ఘాతం, గుండెపోటులు వచ్చి మరణిస్తున్నారు. మృతుల్లో అధిక శాతం యువకులు, మూడు, నాలుగు పదుల వయసు ఉన్నవారే అధికం. అర్ధరాత్రి వీధుల్లో కుక్కలు ఏడ్చాయంటే ఏ ఇంట్లో శవం లేస్తుందోనని ప్రజలు భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమంటు కాలం వెలదీస్తున్నారు. గ్రామానికి ఏమైనా కీడు జరిగిందా... గాలి పట్టిందా అనే అనుమానాలతో సతమతమవుతున్నారు. కొందరు గ్రామాన్ని విడిచి వెళ్లిపోవాలని ఆలోచనలు సైతం చేస్తున్నారు...

**-గ్రామ పెద్దలు దృష్టి సారించాలి**

ఎటపాకలో మారణకాండ మారుమోగ్రుతున్న నేపథ్యంలో గ్రామ పెద్దలు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. ఇలాగే చూసి చూడనట్టు వెళితే మరణాల సంఖ్య పెరిగే అవకాశం లేకపోలేదు. పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు కొరకు ఆలోచించాలి. అందరూ ఒకచోట సమావేశమై చర్చించాలి. ప్రత్యామ్నాయ చర్యలకు సిద్ధం కావాలి. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందంగా విపత్తు మన వరకు వచ్చే లోపే ముందడుగు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుక



**టిఎన్జిఓస్ భవన్‌లో జాతరను తలపించిన ఐదోరోజు బతుకమ్మ**

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

టిఎన్జిఓస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అట్ల బతుకమ్మ వేడుక ఆదివారం అత్యంత ఘనంగా వైభవంగా జరిగింది. జిల్లా కల ెక్టర్ మిజాముల్‌ఖాన్ ఆదేశాల మేరకు టిఎన్జిఓస్ భవన్‌లో ఆదివారం సాయంత్రం జిల్లా కమిటీ అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా, భక్తి శ్రద్ధలతో పాల్గొని బతుకమ్మ గీతాలు ఆలపిస్తూ బతుకమ్మ ఆడారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభ సూచకంగా గౌరమ్మకు కుంకుమ, పసుపు సమర్పించి బతుకమ్మ వేడుకను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాలొని మహిళలతో కలిసి భక్తితో బతుకమ్మ కార్య క్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి భక్తితో బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిథి టిజిఈజెఏసి సెక్రటరీ జనరల్ మంజుల నరేందర్ పాల్గొని గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. తెలంగాణ సంస్కృతి, సాంప్ర దాయాలు ప్రతీక అయిన బతుకమ్మ వేడుక ను నూతనంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మను ఘనంగా జరుపుకునే అవ కాశం కలిపించిన ందుకు ఏలూరి ముఖ్య మంత్రి రేవంత్ ౦డ్డికి, ఉ వ ము ఖ్య మం త్రి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధికారుల సహకారంతో తెలంగాణలో అత్యంత ప్ర తి ష్టా త్మ క మై న బతుకమ్మ పండుగను జరిపేందుకు జిల్లా కలెక్టర్, టిఎన్జిఓస్ యూనియన్‌కు అవకాశం కలిపిం చడం పట్ల తామంతా యావత్ ఉద్యోగు లంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి బతుకమ్మ వేడుకకు హాజరైన ప్రతి ఉద్యోగికి శ్రీని వాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో యూనియన్ నాయకులు కొణి దెన శ్రీనివాస్, జడ్ జయ పాల్ విజ య కుమార్, ఎస్.లలిత కుమారి, కొమరగిరి దుర్గా ప్రసాద్, పొట పెంజర రామయ్య, గుంటుపల్లి శ్రీనివాస్, తాలూరి శ్రీకాంత్, సగురి ప్రకాష్, బుసా చంద్ర శేఖర్, పెది నేని రాధాకృష్ణ, రవిచంద్ర కొప్పుల దిలీప్, సెర్ప్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు జంగం లక్ష్మణ్‌రావు, కందుల విజయ్, భవాని, వీణా, రవి, మన్మదరావు పాల్గొన్నారు.

**బతుకమ్మ వేడుక ప్రతి ఇంటి పండుగ - ఏలూరి**

బతుకమ్మ పండుగ ప్రతి ఇంటి పండుగ అని ఏలూరి పేర్కొన్నారు. టిఎన్జిఎస్ ఆధ్వ ర్యంలో భవన్‌లో ఏర్పాటు చేసిన బతుక మ్మ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం మాట్లాడుతూ బతుకమ్మ విశిష్టతను వివరించారు. ప్రతి ఉద్యోగి భక్తితో, ఆనందంతో పాల్గొనే పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు.

## నూకల నరేష్‌రెడ్డి మృతికి సంతాపం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మహబూబాబాద్ ప్రాంత వాసి నూకల నరేష్‌రెడ్డి బాధాకరమని ఖమ్మం జిల్లా గాంధీపథం అధ్యక్షుడు, ఉమ్మడి రాష్ట్రాల రోటరీ మాజీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురామిరెడ్డితో కలిసి నరేష్‌రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. వీరి వెంట దోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్రనాయక్ భద్రాచలం రివర్ సైడ్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు డా.మడిపెద్ది రమేష్ కోశాధికారి ధనికొండ రాఘవయ్య ఉన్నారు.

## అమ్మవారి సేవలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా భద్రాచలం అశోక్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గ అమ్మవారి మండపాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దీపాలంకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, కొండిశెట్టి కృష్ణమూర్తి, ఎం.డీ.నవాబ్, రత్నం రజనీకాంత్, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, జమీర్, ఆలయ కమిటీ సభ్యులు పితాని భాను, కల్లూరి బాను, సతీష్, దుర్గ, జావిద్, రాము, శ్రీరామ్, పవన్, పిటర్, సాయి, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టికు ఘనస్వాగతం పలికిన పొదెం

**-భట్టి అపార అనుభవం**

**రాష్ట్ర అభివృద్ధికి సోపానం అంటూ ఉద్ఘాటన**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రయత్నంలో భాగంగా అమెరియా, జపాన్ తదితర రాష్ట్రాల్లో పర్యటించి విజయవంతంగా తన పర్యటనను ముగించుకుని స్వరాష్ట్రానికి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకొచ్చే విధంగా మల్లు భట్టి విక్రమార్క విదేశాల్లో పర్యటించి అక్కడి ప్రభుత్వ పెద్దలను కలిసి ప్రయత్నాలు చేయడం శుభసూచికమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మల్లు భట్టి విక్రమార్క అపార అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గాడి తప్పిన ఆర్థిక విధానాన్ని తీర్చి దిద్ది తెలంగాణ రాష్ట్రాన్ని సుసంపన్నమైన రాష్ట్రంగా ఆవిర్భవించేందుకు భట్టి విక్రమార్క ప్రయత్నిస్తున్న తీరు ఆదర్శప్రాయం అన్నారు. నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయనిస్తూ దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని పొదెం వీరయ్య హర్షం వ్యక్తం చేశారు.

## లో వోల్టేజీ సమస్య పరిష్కరించాలి

**-మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని తూరుబాక ప్రాంతంలో లోవోల్టేజీ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సీపీయం పార్టీ రాష్ట్ర నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ తూరుబాక 7వ శాఖ మహాసభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బొల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మహాసభలో మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ... తూరుబాక ప్రాంతంలో నిత్యం కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, లోవోల్టేజీ సమస్య బాగా ఉందని, వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. తూరుబాక గ్రామంలో కట్టిన డబుల్‌బెడ్‌రూం ఇల్లులు ప్రారంభానికి నోచుకోక శిధిలావస్థలో ఉన్నాయని, అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూంలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలో సీపీయం పార్టీకు పూర్వవైభవం తీసుకురావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కారం పుల్లయ్య, మర్మం చంద్రయ్య, బొల్లి సూర్యచంద్రరావు, కుమ్మరికుంట్ల సాంబశివరావు, బొల్లి నాగేశ్వరరావు, సాయిబాబు, నాగిరెడ్డి, ప్రమీలా, కన్నెబోయిన రమణ, కందుల నర్సింహారావు, అజ్మీర రాము, మాన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2008 - 2010వ బ్యాచ్



బీఎస్సీ బీజెడ్‌సీ, ఎస్‌టీసీ గ్రూప్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 14 యేళ్ళ అనంతరం ఆనాటి విద్యార్థులంతా ఒక్కచోట చేరి గత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ .. పూర్వ విద్యార్థులు కళాశాల ప్రగతికి తమ వంతు సహకారంగా నిలవాలన్నారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన సుదీర్ఘమైన చరిత్ర భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఉందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తోటపమళ్ల బాలయోగి, కెమిస్ట్రీ అధ్యాపకుడు వెంకటేశ్వర్లు, కార్యక్రమ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరి నరేష్ పాల్గొన్నారు.

## ధనలక్ష్మి అలంకారంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలోని



బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపం శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనేకమంది మహిళా భక్తులు అమ్మవారి ముందు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. అదేవిధంగా మండప కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణదేవీగా దర్శనమిచ్చిన శ్రీకనకదుర్గమ్మ తల్లి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్‌లో పాతమార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గమ్మ మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ వారు ఆదివారం భక్తులకు అన్నపూర్ణదేవీగా భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. అదేవిధంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి రోజు నిత్యన్నదానం జరపడం విశేషం. కావున ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అనేకమంది భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భవాని మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి

**-ఆటో డ్రైవర్‌లు ధృవపత్రాలను తమ వెంట ఉంచుకోవాలి**

**-ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా అందరూ పాటించాలని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వివిధ ప్రదేశాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సరైన ధృవపత్రాలు లేని వాహనాలను ఆపి వెంటనే చలానా విధిస్తున్నారు. అంతేకాకుండా నెంబర్ ప్లేట్‌లేని ద్విచక్రవాహనాలను, ఆటోలను ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు తరలించి నెంబర్ ప్లేట్‌లను విధిస్తున్నారు. గత రెండు రోజులుగా సుమారు 40 ఆటోలను గుర్తించి ఆటోలకు నెంబర్‌లను ఏర్పాటు చేసి, డ్రైవర్‌లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మధుప్రసాద్ మాట్లాడుతూ .. వాహనదారులందరూ తమ వెంట సరైన ధృవపత్రాలను ఉంచుకోవాలని, తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలని పాటించాలని, ఈ స్పెషల్ డ్రైవ్‌లు నిర్విర్యంగా కొనసాగుతుందని తెలియజేశారు. నిబంధనలను అతిక్రమించిన వాహనదారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## శ్రీలలితా బాలత్రిపుర సుందరిదేవిగా అమ్మవారి దర్శనం

సారపాక, ప్రభాతవార్త :



బూర్గం పహాడ్ మండలంలోని సారపాకలో సాకేతపురి వర్తకసంఘం ఆధ్వర్యంలో శ్రీదేవీశరన్న వరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతు న్నాయి. ఆదివారం శ్రీకనకదుర్గ అమ్మవారు శ్రీలలితా త్రిపురసుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలకు అమ్మవారి ముందు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. మండపం వద్ద సుమారు 1800ల మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహింఆరు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, వై.వీ.రమణ, కమల్‌సాహు, కోశాధికారి కే.గోపి, కిషోర్, సభ్యులు సిలువేరు వీరాంజనేయులు, అంకిరెడ్డి, సుంకు శశాంక్, భూమా చంద్రశేఖర్, సుంకు వాసు, దార్రాజు, రవితేజ, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*చిట్యాల, అక్టోబర్ 6, ప్రభాతవార్త*

అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మడలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాలకు చెందిన 77మంది లబ్దిదారులకు రూ.26.7లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ..పేద, నిరుపేద ప్రజలకుసిఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా



ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. సిఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదలో సిఎం సహాయనిధి ఆపద్భాందవునిలా ఆదుకుంటుందని తెలిపారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సిఎంరిలీఫ్ ఫండ్ ను దస్వినియోగపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా కార్యదర్శి ముఖిరాల మధువంశీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, నాయకులు కామిడి రత్నాకర్ రెడ్డి, దొడ్డి కిష్టయ్యా, చిలుకల రాయకుమురు గడ్డం కొమురయ్యా, దబ్బెట అనిల్, గజ్జి రవి, గంగాధరి రవీందర్, జాలిగెపు భద్రయ్యా, నేరెళ్ల సమ్మయ్యా, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండల నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి నికర లాభాల్లో వాటాను వెంటనే చెల్లించాలి

**- రూ.2412 కోట్లలో లాభాల వాటాను వెనక్కి తీసుకోవాలి**

**- రూ.4701 కోట్లలో వాటాగా 33 శాతం ఇవ్వాల్సిందే**

*రుద్రంపూర్, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*

సింగరేణి 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన రూ.4701 కోట్ల నికర లాభాల నుంచి సంస్థ విస్తరణ పెట్టుబడులకు రూ.2289 కోట్లు కేటాయించి మిగిలిన రూ.2412 కోట్ల నుంచి 33 శాతం రూ.796 కోట్లను కార్మికులకు బోనస్‌గా ప్రకటించిన విధానాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో నిర్వహించిన నిరసన దీక్ష కార్యక్రమానికి టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, ఇల్లెందు, కొత్తగూడెం, మణుగూరు ఏరియాల ఉపాధ్యక్షులు ప్రసంగించారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని సింగరేణి సంస్థకు గణనీయమైన లాభాలు తెచ్చి పెట్టిన కార్మికులను కాంగ్రెస్ సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందని, చేతిలో పాలన ఉంది కదా అని ఇష్టానుసారంగా చేస్తూ కార్మికులను నష్టపర్చడం సరికాదని అన్నారు. కార్మిక ఓట్లతో గెలిచిన కార్మిక సంఘాలు వారి పైరవీల కోసం కాంగ్రెస్ పాలనకు వంతపాడుతూ కార్మికులను మోసం చేశాయని ఆరోపించారు. దసరా పండుగను పురస్కరించుకొనరి ఇస్తున్న అరకొర లాభాల వాటాను సహించబోమని మొత్తం నికర లాభాల్లో వాస్తవిక లాభాలను కార్మికులకు చెల్లించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంను వదిలిపెట్టేది లేదని అన్నారు. కొత్తగూడెం రీజియన్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, గడప రాజయ్యా, తుమ్మ శ్రీనివాసరావు, జాఫర్, నాగెల్లి తదితరులు పాల్గొన్నారు.

# వెంగళరావు సాగర్ ప్రాజెక్టు ఆక్రమణకు గురి

**- అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు**

**- కమీషనర్‌ను కలిసిన కనికరించడం లేదంటున్న గిరిజన సొసైటీ అధ్యక్షుడు పాన్ల లక్ష్మయ్య**

*చంద్రుగొండ, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలం సీతయ్యగూడెం గ్రామం ఆనుకొని ఉన్న వెంగళరావు సాగర్ ప్రాజెక్టు శకం ఆక్రమణకు గురైంది. ప్రాజెక్టుకు ఆనుకొని ఉన్న కొందరు గిరిజన నేతలు ప్రాజెక్టు శకం భూములను సుమారు 150 నుంచి 200 ఎకరాల్లోపు ఆక్రమణకు గురైనట్లు గిరిజన మత్స్యశాఖ సొసైటీ మండల అద్యక్షుడు పాండ్ల లక్ష్మయ్య తెలిపారు. వివరాలిలా ఉన్నాయి... మండలానికి గుండెకాయ లాంటి వెంగళరావు ప్రాజెక్టు సాగర్‌ను 1977లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు గిరిజనులు, మండల ప్రరజల అభివృద్ధి కోసం 403 ఎకరాల విస్తీర్ణంలో ప్రాజెక్టును నిర్మించి 1978లో అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రాజెక్టు భూములపై కొందరు గిరిజన నేతలు కన్నేసి ఆక్రమించుకుంటున్నారని, దానిలో వరి , పొగాకు,ొశనగ మరికొన్ని ఇతర పంటలు సాగు చేసుకుంటున్నారని, ముందుగా ఇరిగేషనన ఏఈ, డీఈ అదే విధంగా చంద్రుగొండ తహసీల్దార్, ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్‌కు ఆఖరికి



భాగ్యనగరం వెళ్లి కమిషనర్‌కు కూడా ఆక్రమణపై వినతిపత్రం అనందజేసినా కనికరించలేదని కన్నీటి పర్యంతమయ్యారు. ఆ ప్రాజెక్టుని నమ్ముకొని చెరువులోనే చేపలు అమ్ముకొని సుమారు వంద గిరిజన కుటుంబాలు పైగా జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికే సుమారు 150 ఎకరాల నుంచి 200 ఎకరాల లోపు ఆక్రమణకు గురైంది. ఇప్పటికైనా సంబందిత అదికారులు స్పందించి ఆక్రమణకు గురైన భూములను ప్రాజెక్టును తిరిగి తెచ్చేలా చూడాలని వేడుకున్నారు. ఎరువులో సేద్యం చేస్తున్న కొందరు గిరిజన నేతలకు ఇది చెరువు భూములు అని చెప్పినా వినకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఆఖరికి వారు సైతం గిరిజన నేతలు ఇస్తున్న మామూళ్లకు తమపైనే కేసులు పెట్టి బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేకాకుండా కొందరు రాజకీయ నాయకులు దీనిలో తలదూర్చి బెదిరింపులు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. దీనికితోడుగా గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రాజెక్టు అలుగు గండిపడి నీటి ప్రవహానికి చేపలు నెట్టు వలలు ఇతర సామాగ్రి కొట్టుకుపోయి మరింత నష్టపోయామని పలువురు తెలిపారు.

***- కరుణించబోతున్న కమిషనర్...***

మరో రెండు మూడు రోజుల్లో వెంగళరావు ప్రాజెక్టును కమిషనర్ పరిశీలించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రాజెక్టు అలుగు గండి పడి ప్రాజెక్టులో నీరు నిల్వ లేకపోవడం రైతులు, గిరిజన కష్టాలను తెలుసుకొని ప్రాజెక్టు మరమ్మతులు గాను పూర్తి ంచనా వేసి నిధులు మంజూరు చేసి వెంగళరావు సాగర్ ప్రాజెక్టుకు పూర్వ వైభవం తీసుకురాబోతున్నట్లు సమాచారం. అదే విధంగా ఆక్రమణకు గురైన భూములను పరిశీలించి సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకోతున్నట్లు తెలుస్తోంది.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## బతుకమ్మ ఏర్పాట్లకు ముస్తాబు

**-పిచ్చి మొక్కల తొలగింపు, వీధి దీపాల ఏర్పాటు**

*కాటారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త*



సద్దుల బతుకమ్మ, దసరా పండగను పురస్కరించుకొని కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాట్లను అధికారులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. వీధి దీపాలను విద్యుత్ స్థంబాలకు అమర్చుతున్నారు. అదేవిధంగా రోడ్లకు ఇరువైపులా పెరిగినా పిచ్చి చెట్లను పంచాయతీ సిబ్బంది తొలగిస్తున్నారు. ఇట్టి పనులను అధికారుల సూచనల మేరకు కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తు పలు సూచనలు చేస్తున్నారు.

## ట్రాలీ యూనియన్ అధ్యక్షునిగా బొల్లం కిషన్

*కాళేశ్వరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త*



ఆదిముక్తీశ్వర స్వామి ఆలయం దగ్గర కాళేశ్వరం ట్రాలీ సభ్యులందరూ కలిసి సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. ఈసమావేశంలో ట్రాలీ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర యూనియన్ అధ్యక్షునిగా బొల్లం కిషన్, ఉపాధ్యక్షునిగా సుంకరి పవన్, కోశాధికారిగా మక్సుద్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా ధరల వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో యాదగిరి సతీష్, ఎర్రోళ్ల శ్రీనివాస్, పోలం రాజశేఖర్, గోర శ్రీకాంత్, సాగర్, ఫర్వేజ్, లేతకరి తిరుపతి, మాచర్ల మనోహర్, ఎస్‌కె జావిద్, సిరంగి రవి, తునూరి శ్రీను, జిట్టావేన సాయి, లేతకరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు

*గణపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త*

మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుల్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆశ్వయుజ మాసం శరదృతువు దక్షిణాయనం చవితి విశాఖ నక్షత్రం పర్వదినం సందర్భంగా ఆదివారం గ్రామదేవతలకు రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూల పల్లి నాగరాజు నిర్వహించారు. ప్రతి నెల గ్రామ దేవతలకు కోటగుల్లు పరి రక్షణ కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.



## ఆకాశవాణి వాఖ్యతల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రభాతవార్త- బాలసముద్రం:




ఆకాశ వాణి వరంగల్ జిల్లా వాఖ్యతల నూతన సంఘాన్ని ఆదివారం హన్మ కొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో గల నేరేళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా డా.పసుల ఎల్లయ్య వ్యవహరించగా నూతన అధ్యక్షుడుగా డా.మోటె చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా అర్షం సదానందం, కోశాధికారిగా డా.పి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గాదె శ్యామ్, బి.చైతన్య, సి.స్వప్న, సహాయ కార్యదర్శులుగా ఎం.స్రవంతి, కే.రామకృష్ణచారి, గౌరవ అధ్యక్షులుగా పల్లె నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులుగా డా.పి.ఎల్లయ్య, డా.ముగ్దం వాణి, శ్రీకృష్ణ, డా.డి.చంద్రశేఖర్‌రావు, ప్రచార కార్యదర్శులుగా సందెల కిషోర్, గడ్డం శోభారాణి, సాంస్కృతిక కార్యదర్శులుగా బి.సుమలత, జె.శ్రీనివాస్, సమన్వయ కర్తలుగా కే.భాగ్య, జివాణి, కార్యవర్గ సభ్యులుగా డా.ఎం.శ్యామలత, జీ.స్వాతి, సంధ్యారాణి, సతీష్‌లు ఎన్నికయ్యారు. రెండవ సారి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా డా.మోటె చిరంజీవి, ప్రధాన కార్యదర్శి అర్షం సదానందం, ఎంపికైనందుకు అసోసియేషన్ బాద్యులు అభినందనలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పర్వతగిరి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2014-2015లో పదవ తరగతి పూర్తయిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం గాయంత్రి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో సుమారు 40మంది పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులతో కలిసి వారి యొక్క పాత జ్ఞాపకాలనుస్మరించుకుంటూ స్కూల్ పిల్లల్లాగా మారిపోయారు. విద్యార్థుల యొక్క బాగోగులు తెలుసుకున్నారు. ఆటలు పాటలతో అలరించారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. స్నేహితులకు ఆపదలో ఉండగా ఉంటామని హామీ ఇచ్చారు. వచ్చిన ప్రతి ఒక్కరు ఆత్మీయ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు బొట్ల శ్రావణ్, లోకేష్, మొగిళి, ఎండి హైమద్‌బాషా, జుబేద్, హరీష్, రాజు, మధు, భరత్, శ్రావణ్, మానస, అభేద, మంజుల, దివ్య, సంధ్య, జ్యోతి, శిరీష, అనూషా తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రకృతితో మమేకం అయ్యే పండుగ బతుకమ్మ

### -మాజీ చీఫ్‌విప్ బిఆర్‌ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త- బాలసముద్రం:

ప్రకృతితో మమేకమైన పండుగ బతుకమ్మ అని పూలతో ప్రపంచమంతా ఆ భగవంతుని పూజ చేస్తే ఆ పూలను పూజించే గొప్ప సంస్కృతి కేవలం మన తెలంగాణ ప్రాంతంలోనే ఉందని మాజీ చీఫ్‌విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బతుకమ్మ సంబరాలను ఆదివారం బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. మహిళలు యువతులు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో వచ్చి ఆనందంగా బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దాస్యం వినయ్‌భాస్కర్, కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.



## బతుకమ్మ దుర్గామాత ఉత్సవాలకు స్థలం ఏర్పాటు

### -ఎంపీడీవో ఎన్.విజయ్ కుమార్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ ఆవరణ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు విస్తీర్ణంతో ఉన్న స్థలంలో బతుకమ్మ దసరా ఉత్సవాలకు ఏర్పాటు చేసినందుకు ఎంపీడీవో ఎన్.విజయ్‌కుమార్ స్పెషల్ ఆఫీసర్లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా మణులు స్వేచ్ఛగా బతుకమ్మ సంబరాలు ఏర్పాటు చేసుకొనుటకు ప్రదేశంలో ఉన్నా పిచ్చి మొక్కలను తొలగిస్తూ సుదును సేపిస్తున్న ఎంపీడీవోకి సెక్రటరీ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోడిశాల యాదగిరి గౌడ్, గోలి రాజేశ్వరరావు, శీలం అనిల్ కుమార్, అంబాల శ్రీకాంత్, భక్కి గోడిశాల వినయ్ గౌడ్, అంబాల యువరాజు, రాజు, కొమ్మిడి జితేందర్ రెడ్డి, రాజిరెడ్డి, గోడిశాల సంధ్యా, మండల నాయకులు పిన్నింటి సుష్మ, శనిగరపు సాహూ, అంబాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాలకు బియ్యం అందజేత

హసన్ పర్తి, అక్టోబర్ 6, ప్రభాతవార్త:



హసన్ పర్తి మండలంలోని మల్లారెడ్డి పల్లె గ్రామంలో వివిధ కారణాల చేత మృతి చెందిన వక్కల సమ్మయ్య, వక్కల ఉప్పలయ్య, కుక్కముడి ప్రమీల కుటుంబ సభ్యులకు గ్రామ మాజీ ఉపసర్పంచ్ యుగంధర్ యాదవ్ ఆర్థిక సాయంతో పాటు 50 కేజీల బియ్యం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యుగందర్ మాట్లాడుతూ.. గ్రామంలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి తనకు తోచిన విధంగా సహాయం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల సమస్యలపై కమిషన్‌లో చర్చిస్తా

### సన్మాన సభలో చిట్యాల శ్వేత

పరకాల,ప్రభాతవార్త:



మహిళల సమస్య లపై కమిషన్‌లో చర్చించి బాధితులకు న్యాయం చేస్తానని చిట్యాల ఐలమ్మ ముని మనుమరాలు చిట్యాల శ్వేత అన్నారు. చిట్యాల శ్వేత మహిళ కమిషన్ సభ్యురాలిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం హన్మకొండ జెడ్పి మినీ కాన్ఫరెన్స్ హాలులో చిట్యాల శ్వేతను ఉమ్మడి వరంగల్ జిల్లా రజక సంఘం ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వారసురాలిగా సమాజానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మహిళా కమిషన్ సభ్యురాలిగా తన భాద్యత మరింత పెరిగిందని సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న దాడులు హింసకు విరుగుడుగా కమిషన్ సభ్యులతో చర్చించి పూర్తిస్థాయి నివారణ చర్యలకు ప్రణాళికలు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసి వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, కుదురుపాక పోషం, నేరెళ్ల పరుశురామ్, కోమరాజు ప్రశాంత్, చాగంటి రవి, నగునూరు ఎల్లయ్య, కొంరాజు అశోక్, నేరెళ్ల వెంకటేశ్వర్ల, నేరెళ్ల విజయ్‌కుమార్, చాపర్తి కుమార్ గాడ్దె, పరకాల శ్రీనివాస్, కొత్తపల్లి శివ, ఖమ్మంపాటి యాకయ్య, గోపరాజు రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ల అవతారంలో మెడికల్ షాపుల యజమానులు

### మెడికల్ షాపుల్లో కొత్త ఒరవడికి శ్రీకారం

### మందులు అమ్మే షాపుల్లో గుమాస్తాలు

### ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల విక్రయాలు

### కనిపించని డ్రగ్ ఇన్స్‌పెక్టర్ల తనిఖీలు

### అయోమయంలో రోగుల బందువులు

పరకాల,ప్రభాతవార్త:

మెడికల్ షాపుల్లో నయా దందాకు శ్రీకారం చుట్టారు...రోగాలతో వచ్చే నిరుపేద కుటుంబాల ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారు. మెడికల్ షాపుల పేరుతో లైసెన్స్‌లు తీసుకొని తెరమాటున కొత్త దందాను నడిపిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. రోగికి సూది ఇచ్చే దగ్గర నుండి గ్లూకోజ్ బాటిల్ వరకు అన్నీ తామే అంటూ రోగులతో చలగాటమాడుతున్నారు. కొందరు కంత్రిగాళ్లు..ఏకంగా సర్జరీలు చేస్తూ రోగుల వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు గుంజుతున్నారు. రోగులకు జ్వరం దగ్గర నుండి మొదలు క్యాన్సర్ వరకు అన్ని జబ్బులకు తామే నయం చేస్తామంటూ జనాల నుండి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు కొందరు. పరకాల డివిజన్‌లో నడుస్తున్న కొన్ని మెడికల్ షాపుల వ్యవహారం ఇక వారు చేసే వైద్యం వికటించి కొందరు అమాయకుల ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇంత జరుగుతున్నా జిల్లా వైద్య శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం పలువురి ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**మెడికల్ షాపుల ...:**

ఇదిలా ఉంటే మరికొందరు మెడికల్ షాపుల నిర్వాహకులు అదే మెడికల్ షాపు వెనక భాగంలో పీఎంపీ ఆర్ఎంపీలను పెట్టుకొని దందాను కొనసాగిస్తున్నారు. రోగి తలనొప్పి అని మెడికల్ దుకాణానికి వస్తే షాపు వెనక భాగంలో డాక్టర్ ఉన్నారంటూ రోగిని వెనకకు పంపి మందుల చీటి రాయించి కౌంటర్ వద్ద మందులు ఇచ్చి వారిని నిలువెల్ల దోచుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. వైద్యం వికటించి రోడి మరణిస్తే తమకేమి తెలియదంటూ చేతులెత్తేస్తున్నారు. తెర ముందు తెరచాటున దందాను యెదేచ్ఛగా సాగిస్తున్నా తనిఖీలు చేయాల్సిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు కనపడకుండా పోయింది. వీరు చేసే వచ్చి రాని వైద్యంతో రోగుల శరీరంలో మార్పులు వచ్చి వారి శరీరాకృతులు మారుతున్నాయని కొందరు ఆర్ఎంపిలు అయితే చివరకు చెట్ల పసరు పోసి వ్యాదులను నయం చేస్తామంటూ మరీ వైద్యం చేస్తున్నారు.

**నిర్వాహకులు మాయాజాలం...:**

మెడికల్ దుకాణాల నిర్వాహకులు అరచేతిలో మాయాజాలం చూపిస్తున్నారు. అదేలాగంటే ఒక్కోసారి చర్మసంబంద వ్యాదులు బీపి, షుగర్, నిద్రమాత్రలు టిబీ రోగాలకు సంబందిచం డాక్టర్ మందుల చీటి(ప్రిస్క్రిప్షన్) లేకున్నా ఇష్టానుసారంగా రోగులకు మందులను విక్రయిస్తున్నారు. ఈ రోగాలు ఉన్న వ్యక్తులు మెడికల్ దుకాణాలకు వెళితే పీఎంపి, ఆర్ఎంపి డాక్టర్లతో చెకప్ చేపిస్తున్నారు. లింగ నిర్ధారణ పరీక్షల నుండి ఎయిడ్స్ వ్యాది వరకు అన్ని రోగాలను నయం చేస్తామంటూ రోగులను శఠగోపం పెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వైద్యం వికటించి చనిపోయిన రోగుల శవాలను సెటిల్‌మెంట్‌లకు సైతం పాల్పడు తున్నారని విమర్శలు వస్తున్నాయి. వీరిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**కొరవడిన డ్రగ్స్ ఇన్సె పెక్టర్ల తనిఖీలు :**

మెడికలన దుకాణాల యజమానుల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని పలువురు వాపోతున్నారు. ఈ విషయమై కొందరు ప్రజలు గతంలో కొందరు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్లకు పిర్యాదు చేస్తే ఇప్పటి వరకు ఇక్కసారైనా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామాల ప్రజలు మండి పడుతున్నారు. ఇంత జరుతున్నా జిల్లా డ్రగ్ ఇన్సెపెక్టర్లు ఇంత వరకు మెడికల్ షాపులను తనిఖీలు చేయకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకైనా ఉన్నతాధికారులు తనిఖీలు చేయని అధికారులు షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# పనులు ఫుల్... క్రమబద్ధీకరణ నిల్

**బ్రతుకు భరోసా లేని అన్‌మ్యాన్డ్ వర్కర్లు**
**60 మంది వర్కర్లు విద్యుత్ షాక్‌కు బలి**
**రోడ్డున పడ్డ అన్‌మ్యాన్డ్ వర్కర్ల కుటుంబాలు**
**రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**ములుగు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** తెలంగాణ ఎన్‌పీడీసీఎల్ పరిధిలో అన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ వర్కర్లుగా ఏళ్ల తరబడి పనిచేస్తున్న నిరుద్యోగ ఉద్యోగ వర్కర్లు క్రమబద్ధీకరణకు నోచుకోవడం లేదు. గత కొన్నేళ్లుగా పనిచేస్తున్న అన్ మ్యాన్డ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, బీమా, ఈపీఎఫ్ లేదనే కారణంతో రెగ్యులరైజేషన్‌కు నోచుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1535 మంది ప్రస్తుతం పనిచేస్తున్నారు. రాత్రినక, పగలనక విధులు నిర్వర్తిస్తున్న అన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ వర్కర్లకు రెగులరైజేషన్ చేయకపోవడంతో కార్మికులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడంతో అన్ మ్యాన్డ్ డిస్ట్రిబూషన్ వర్కర్లకు బ్రతుకు భరోసా లేకుండా పోయింది. దీనితో వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. విధి నిర్వహణలో కొంత మంది కార్మికులు విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోవడం, కొంత మంది గాయాల పాలై దివ్యాంగులుగా మారడం జరుగుతుంది. 2013 వ సంవత్సరంలో 250 మంది కార్మికులు పనిచేయగా, 2015 లో ఎన్పీడీసీఎల్ సీఎండీగా పనిచేసిన కార్తికేయ మిశ్రా 1,607 మంది కార్మికులను కాంట్రాక్టు పద్దతిన నియమించారు. జూనియర్ లైన్ మెన్, లైన్ మెన్, లైన్ ఇన్స్‌పెక్టర్లు చేయాల్సిన పనులను కూడా అన్‌మ్యాన్డ్ వర్కర్లు చేస్తూ పనిభారం మోస్తున్నారు. ఇప్పటి వరకు విధి నిర్వహణలో ప్రమదవశాత్తు సుమారు 60 మంది కార్మికులు విద్యుత్ షాక్‌తో మరణించగా, 53 మంది కార్మికులు దివ్యాంగులయ్యారు. గత ముఖ్య మంత్రి కేసీఆర్ 2016 డిసెంబర్ 4 వ తేదీ వరకు పనిచేసిన కార్మికులను రెగ్యులరైజేషన్ చేస్తామని ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చారు. అందులో భాగంగానే 23 వేల మంది కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ నోచుకున్నారు. ఎన్పీడీసీఎల్‌లో అన్‌మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ వర్కర్లుగా, ఎన్పీడీసీఎల్‌లో కట్టర్లుగా పిలుస్తున్నారు. పేరు మాత్రమే వేరు కాగా, వీరు చేసే పని మాత్రం ఒక్కటే. అయితే ఎస్పీడీసీఎల్ యాజమాన్యం కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లించగా, ఎన్పీడీసీఎల్ యాజమాన్యం మాత్రం చెల్లించలేదు. దీనితో ఎస్పీడీసీఎల్ యాజమాన్యంలో పనిచేస్తున్న అన్‌మ్యాన్డ్ కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేదనే కారణంతో ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయలేదని వారు ఆవేదన చెందుతున్నారు. జీవో నెం. 11 ప్రకారం ఐటీఐ పూర్తి చేసి కార్మికులు స్కిల్డ్ వేతనం రూ. 11,731 చెల్లిస్తున్నారు. అలాగే ఈ వేతనంలో రూ. 1,031 కాంట్రాక్టర్ కమీషన్ రూపంలో కార్మికుల దోపిడి చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రేస్ ప్రభుత్వం స్పందించి తను రెగ్యులరైజేషన్ చేయాలని టీజీ ఎన్పీడీసీఎల్ అన్‌మాన్డ్ కార్మికులు కోరుతున్నారు.

## నాలుగవ రోజు లలిత త్రిపుర సుందరిదేవి అవతారం

**మహాన్నదానం చేసిన పైడిమళ్ల శోభారాణి అనిల్ కుమార్ గౌడ్**



**ములుగు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవములు నాలుగవ రోజు లలిత త్రిపుర సుందరిదేవి అవతారంలో ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమంలో భాగంగా పైడిమల్ల శోభా రాణి, అనిల్ కుమార్ గౌడ్ వారి సౌజన్యంతో అన్న ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు. సాయంత్రం అమ్మవారు కూరగాయల అలంకరణతో అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. అనంతరం భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గౌరవ అధ్యక్షులు బండారి మోహన్ కుమార్, అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులు గట్ల సత్యనారాయణ, దొంతిరెడ్డి వాసుదేవా రెడ్డి, కొత్త సురేందర్, గట్ల శ్రీనివాస్ రెడ్డి, ఆవుల ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అన్నపురెడ్డి, ప్రమోద్ రెడ్డి, కుమార్ జక్కుల సాంబయ్య, నిరంజన్, జెస్వంత్, మహిళా కమిటీ సభ్యులుపాల్గొన్నారు.



## 200 లీటర్ల గుడుంబా పట్టివేత

**ఇద్దరిపై నమోదు చేసిన పోలీసులు**
**పట్టుబడిన గుడుంబా విలువ 80 వేల రూపాయలు**



**ములుగు జిల్లా క్రైమ్, అక్టోబర్ 06, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి చేరువలో ఉన్న వాజేడు మండలంలో వాడవాడలో గుడుంబా గుప్పుంటోంది. కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులే కమిషనర్ల మత్తులో జోగుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజారోగ్యంపై పట్టింపులేని అధికారుల తీరుతో గుడుంబా మాఫియా పల్లెల్లో రెచ్చిపోతుంది. అడ్డు అదుపు లేకుండా సాగుతున్న ఈ అక్రమ రవాణా వ్యవహారం పోలీసుల తనిఖీలు బట్టబయలైంది. ఆదివారం ఉదయం యన్.హెచ్ 163 పై మండపాక వద్ద పెట్రోలింగ్ చేస్తూ, వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసు బృందానికి అనుమానస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులు తారసపడ్డారు. పోలీసులను చూసి వారు పారిపోయే ప్రయత్నం చేయగా చాకచక్యంగా పోలీసులు పట్టుకున్నారు. నంబర్ ప్లేటులేని హీరో హోండా ప్యాషన్ ప్లస్ బైక్ మీద ఉన్న ఇద్దరు వ్యక్తులను విచారించగా వారు అత్కూరి రవి, అత్కూరి నాదు శంకరాజుపల్లి గ్రామస్తులు తేలింది. పారిపోయే క్రమంలో వారిని పట్టుకోగా వారి ఇద్దరి దగ్గర ఒక సంచిలో 200 లీటర్ల గుడుంబా ఉంది వాటి విలువ 80,000/-లు ఉంటుంది. తార్లగూడెం నుండి పట్టుకొని వస్తుండగా పట్టుకొని పంచుల సమక్షంలో గుడుంబా, వాహనాన్ని సీజ్ చేసి వాజేడు పోలీస్ స్టేషన్‌కి తీస్కొని వచ్చి, పైన తెలిపిన ఇద్దరు వ్యక్తులు, వారు వినియోగించిన వాహనం పైన కేసు నమోదు చేయడం జరిగిందని వాజేడు ఎస్సై హరీష్ తెలిపారు.

## దేవగిరిపట్నం లో ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి

*ములుగు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :*



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన ములుగు మండలం లోని దేవగిరిపట్నం గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ సంఘటనలో తేజావత్ హుస్సేన్ (25) మరణించగా, గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి. వివరాలలోకి వెళితే.., తేజావత్ హుస్సేన్ పొలానికి ఎరువులు వేసేందుకు తన ట్రాక్టర్ మీద ఎరువుల బస్తాలు వేసుకొని వెళ్లి కుంట కట్టపైన వేసి, ట్రాక్టర్‌ను వెనక్కి వెళ్లేందుకు అదే కట్టపైనే తిప్పుకుంటుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో ట్రాక్టర్ ఇంజన్ కింద హుస్సేన్ పడిపోయి ప్రాణాలు కోల్పోయారు. తేజావత్ హుస్సేన్ మృతితో కుటుంబంతో పాటు గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న ములుగు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాక్టర్ ను లేపి దాని కింద ఉన్న మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా చేసి, పోస్టు మార్టంకు తరలించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్సైలు వెంకటేశ్వర్లు, రామక్రిష్ణ,కానిస్టేబుల్స్, పోలీసు కానిస్టేబుల్స్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణదేవి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత



**బీబీనగర్, అక్టోబర్ 6 ప్రభాతవార్త** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో బీబీనగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత ఆదివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మాజీ జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి సునిత, నాయకులు పంజాల పెంటయ్య, కాసుల సత్యనారాయణగౌడ్, బెండ ప్రవీణ్, టంటం రఘు, శివకుమార్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, పింగల్ అన్న సేవాద్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, అధ్యక్షులు ఎండి.మోయిన్, సేవాదళ్ సభ్యులు తుమ్మల నరసింహరెడ్డి, హోళియా దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్, ఆంజనేయులు, దాచెపల్లి సంతోష్, ఆవుల శ్రీను, రొడ్డ శ్రీనివాస్, పొట్ట నవీన్‌కుమార్, దేవరుప్పల శ్రీధర్, పృధ్వీ, శివకుమార్, దుర్గామాత ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 8వ తేదీన టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ములుగులో

**బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేయండి**
**టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు**
**టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మేడి చైతన్య**



**ములుగు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** ఈ నెల 8వ తేదీ మంగళవారం నాడు టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్ దివాకర టి.ఎస్ సహకారంతో మంత్రివర్యులు డా. దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సాయం త్రం 4 గంటలకు బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమవుతాయని టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మరియు మహిళా విభాగం అధ్యక్షురాలు మేడి చైతన్యలు తెలిపారు. బ్రతుకమ్మ ఉత్సవాలలో జిల్లాలోని మహిళా ఉన్నతాధికారులు, మహిళా అది కారులు మరియు మహిళా అధికారులు మరియు మహిళా ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## రూ.45 లక్షలతో దుర్గామాత మండపం అంకరణ

*చౌటుప్పల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఆదివారం ధనలక్ష్మీ అవతారంలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం భక్తులు అమ్మవారిని, మండపాన్ని సుమారు రూ.45 లక్షల విలువచేసే రూ.500, రూ.200ల నోట్లతో అలంకరణ చేశారు. కరెన్సీ నోట్ల అలంకరణతో దర్శనమివ్వడంతో ఒక్క సారిగా భక్తులు తండోప తండాలుగా వచ్చి దర్శనం చేసుకున్నారు. కాగా సాయంత్రం ఒక్క సారిగా వర్షం రావడంతో కరెన్సీ నోట్లు తడిసిపోవడంతో తీసివేసినట్లు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కంటెట్టి చంద్రశేఖర్‌గుప్తా తెలిపారు.

# గౌరారంవాగుపై ప్రాజెక్టు నిర్మాణానికి మోక్షం ఎప్పుడో....?





సాగునీరు లేక ఎండిపోతున్న వేలాది ఎకరాల పంటలు
ఎన్నో ఏళ్లగా సాగునీరు వృధా అవుతున్న వైనం
అధికారుల దృష్టికి తీసుకెళినప్పటికీ నిర్లక్ష్య వ్యవహారం
ప్రాజెక్టు నిర్మిస్తే 4 గ్రామాల్లో రెండు పంటలుసాగు
జిల్లా కలెక్టర్ వాగును సందర్శించి పరిశీలించాలని పలు గ్రామాల రైతులు వినతి

**తాడ్వాయి,అక్టోబర్ 06, ప్రభాతవార్త:** గౌరారం వాగుపై ప్రాజెక్టు నిర్మానానికి మోక్షం ఎప్పుడోనని పలు గ్రామాల ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. తాడ్వాయి మండలం, న ర్సాపూర్ సమీపంలో ప్రవహిస్తున్న ఈ వాగు జీవ నదిగా ఎల్లకాలం పారుతుంది. నీరంతరం నీరంతా వృధాగా పోయిగోదావరి నదిలో కలుస్తుంది. వాగునీరు నిల్వలేక పోవడంతో నర్సాపురం, పంబాపురం, ఐలాపురం గ్రామాలలో సాగుభూములు ఎండి పోతున్నాయి. సాగు చేసిన పంటలు సైతం ఎండిపోవడంతో చేతికందక రైతులు లబోదిబోమంటున్నారు. పంటలు సాగులేక పోవడంతో గ్రామంలోని పేదలకు కూలీపనులు కూడా ఉండటం లేదంటున్నారు. బీరెల్లి వెళ్లే ప్రధాన రోడ్డుకే ఈ వాగు ఉంటుంది. నీరు వృధాగా పోకుండా రైతులంతా కలిసి ఇసుక బస్తాలను చెక్ డ్యామ్‌పై అడ్డంగా వేసి నీటి నిల్వ చేస్తున్నారు. అయినప్పటికీ నీటి ప్రవాహం పెరిగితే ఇసుక బస్తాలు కొట్టుకుపోతున్నాయి. రైతులంత కష్టపడి ఇసుక బస్తాలు వేస్తే కొట్టుకు పోవడంతో ఫలితం లేకుండా పోతుంది. ఇదిలా ఉండగా, వాగునీటిని పొలాలకు సరఫరా చేసే షెట్టర్లు పాడైపోయాయి. దీంతో పొలాలకు సాగునీరు పోకుండా ఆగిపోతుంది. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి రైతులు పలు దఫాలుగా తీసుకెళ్లినప్పటికీ సమస్యను నిర్లక్ష్యంగా వదిలేశారు. కాటాపురంలోని ఊరగంట, ఐలాపురంలోని పిలేనికుంట, నర్సాపురంలోని మూడు చెరువులు, దామరవాయిలోని ఊరచెరువు ఈ వాగునీటితోనే నిండుతున్నాయి. ఒక్కొక్క చెరువు, కుంట కింద 40 ఎకరాల నుండి 80 ఎకరాల వరకు పొలాల్లో పంటలు పండుతాయి. గౌరారం వాగుపై ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ఐదు గ్రామాలు అభివృద్ధిలోకి వస్తాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. వాగును సందర్శించి పరిశీలించాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# అడవి బిడ్డల గ్రామాలకు రోడ్లు లేక అవస్థలు





కొడిసెల క్రాస్ నుండి అడవిలో కాలినడకన వెళ్లాల్సిందే
ఏనాడూ పాలకులు పట్టించుకోలేదు
అధికారులు గ్రామాలకు రాలేదు
వ్యాధులు ప్రబలితే వైద్యం కరువై కావడిలో మోయాల్సిందే
శతాబ్దాలు గడిచినా అడవి గ్రామాలకు రోడ్లు లేనట్లే
గిరిజనుల గురించి పట్టించుకున్న నాధుడే లేడు

**తాడ్వాయి,అక్టోబర్ 06, ప్రభాతవార్త:** అటవీ గ్రామాల్లో ఉంటున్న గిరిజనులకు రోడ్లు లేక అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రాలకు దగ్గరగా ఉన్న గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపడుతున్నారు. కానీ గిరిజనులు వెళ్లే ప్రధాన దారులకు రోడ్లు ఎందుకు వేయడం లేదని అధికారులను ప్రశ్నిస్తున్నారు. బందాల,పోతాపురం, అల్లిగూడెం, బొల్లెపల్లి గ్రామాల గిరిజనులు ఎన్నో ఏళ్లగా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల నుండి ఐదు లేక 6 కిలోమీటర్ల దూరం మేర అడవిలో కాలినడకన రావాల్సి వస్తుంది. బందాల మాజీ సర్పంచ్ ఊకే మోహన్‌రావు, ఎంపిటిసి మొగిలిపల్లి రవీందర్ పలు గ్రామాల గ్రామస్తులు తెలిపారు. ద్విచక్ర వాహనాలు ఉన్న వారు వారిటిపై వెళ్తుంటారు. గుంతలు పడి కంకర తేలిన రోడ్డుపై అవస్థలు పడుతూ కొడిసెల క్రాస్ రోడ్డుకు చే రుకోవాలి. బైక్‌లు లేని వారు కాలినడకనే మూటా ముల్లె కావడికి కట్టుకొని వస్తుంటామని తెలిపారు. పస్రలోని గుండ్ల వాగు నుండి కొడిసెల వరకు తారు రోడ్డు నిర్మాణం వేశారు. ఈ పనులకు అటవీశాఖ అనుమతులున్నాయని అంటున్నారు. కొడిసెల క్రాస్ నుండి పోతాపురం వరకు రోడ్డు నిర్మాణానికి అ టవీశాఖ అనుమతులు లేవనడంలో ఆంతర్యమేమిటని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అండ్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం మూలంగానే రోడ్డు సమస్యను పట్టించుకోవడం లేదని అంటున్నారు. పోచాపురంలోని ఆస్పత్రి ప్రారంభించడానికి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ రావడం జరిగిందని వారికి వినతిపత్రాలు కూడా అ ందజేయడం జరిగిందని, ఆరు నెలలు దాటినా ఏ విధమైన పరిష్కారం కాలేదని అంటున్నారు. ఇప్పటికైనా బందాల, బొల్లెపల్లి, పోచాపురం గ్రామాలకు రోడ్లు నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.

## దసరా సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడలు

-డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అరుణ్

**గోవిందరావుపేట ప్రభాతవార్త :** పసరలో దసరా పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని పసర గ్రామంలో మండల స్థాయి కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అరుణ్ అన్నారు. ఆదివారం మండలంలోని పసర భగత్‌సింగ్ కార్యాలయంలో అరుణ్ మీడియాతో మాట్లాడారు. గ్రామీణ స్థాయిలో ప్రాచీనకాలం నుండి ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న గ్రామీణ క్రీడ కబడ్డీని ప్రోత్సహించాలన్న సంకల్పంతో ఎస్ఎఫ్ఐ మరియు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల స్థాయి 37వ కబడ్డీ క్రీడలను ఈ నెల 8,9 తేదీలలో పసర పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలలో పాల్గొనదలచినవారు వారి వారి జట్ల పూర్తి వివరాలకు 8247679817, 9014321938 ఫోన్ నెంబర్‌లను సంప్రదించి నమోదు చేయించుకోవాలన్నారు. జట్టు ఎంట్రీ ఫీజుగా 200 రూపాయలు నిర్ణయించినామని, అట్టి ఫీజు చెల్లించి జట్టును నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సభ్యులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిరిపల్లి జీవన్, కమిటీ సభ్యులు జిట్టబోయిన అరవింద్, మాదాసు శ్రావణ్,సామ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏటూర్‌నాగారం వార్త

## గ్రంధాలయాన్ని ప్రారంభించిన దనసరి సూర్య

ఏటూర్‌నాగారం, అక్టోబర్ 06, ప్రభాతవార్త:



స్వాతంత్ర సమర యోధుడు, మాజీ సర్పంచ్ కీ॥శే॥ మడుగూరు పోతరాజు, రాజేశ్వరమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు రాజేశ్వరరావు, సుధాకర్, నాగేశ్వరరావులు గ్రంధాలయాన్ని మరియు పీఆర్ఆర్ యూనిటీ అండ్ చారిటి ట్రస్టును ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యోజన కార్యదర్శి మంత్రి సీతక్క తనయుడు దనసరి సూర్య హాజరై గ్రంధాలయాన్ని , చారిటి ట్రస్టును ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కీ॥ శే॥ పోతరాజు కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందించారని కొనియాడారు. మరియు మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నిస్వార్ధ ప్రజా సేవకుడు పోతరాజు అని కొనియాడారు. వారి జ్ఞాపకార్థం వారి కుమారులు సేవా కార్యక్రమం ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ ట్రస్టు ద్వారా పేదలకు మరిన్నో సేవలందించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మాజీ జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, బ్లాక్ కాంగ్రెస్ సభ్యులు ఇర్సవడ్ల వెంకన్న, మాజీ సర్పంచ్ కాకులమర్రి చక్రధర్‌రావు, చలపతి, రఘు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డీఎస్సీ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన అక్కచెల్లెలు

గోవిందరావుపేట, ప్రభాతవార్త :



గోవిందరావుపేట గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాజా మైబుద్దీన్, కుర్షిదబేగం దంపతులకు చెందిన అక్క చెల్లెళ్ల అయేషా,అప్సనాలు డీఎస్సీ ఫలితాలలో ఇద్దరూ అర్హత సాధించారు. ఒకే గ్రామం, ఒకే కుటుంబానికి చెందిన అక్క చెల్లెలు ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఆయేషా,అప్సనాలు ఇద్దరూ అక్క చెల్లెలు. చిన్నప్పటి నుంచి చదువులో మంచి పట్టు ఉన్న వారిని తల్లిదండ్రులు కష్టపడి చదివించడం వలన ఉద్యోగాలు సాధించగలిగారు. తల్లిదండ్రులు తనకున్న కొద్దిపాటి వ్యవసాయంతో కుటుంబ భారాన్ని మోస్తూ కుమార్తెలను చిన్నతనం నుంచి మంచి ప్రవర్తన కలిగేలా తల్లిదండ్రులు క్రమశిక్షణతో పెంచారు. తమ కోసం తల్లిదండ్రులు కష్టపడుతూ తమపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా పట్టుదలతో చదివి ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించామని ఆయేషా, అప్సనాలు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను తమ తల్లిదండ్రులకు కానుకగా ఇస్తున్నామని తెలిపారు. మహమ్మద్ ఖాజా మైబుద్దీన్, కుర్షిదాబేగం దంపతులను గ్రామస్తులు, బంధుమిత్రులు అభినందించారు.

# ఆగని భూ భాధితుల ఆందోళన

## మా భూములు మేము దున్నుకుంటాం

**గూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

ఏకలవ్య పాఠశాల భవన సముదాయ నిర్మాణ స్థల వివాదానికి సంబంధించి భూభాధితుల ఆందోళన ఆదివారం కూడా కొనసాగింది. ఏకలవ్య భవన సముదాయం కొరకు కేటాయించిన భూములు తమవేనని, నిర్మాణ కాంట్రాక్టు సంస్థ భూములు ఖాళీ చేసి వెళ్లాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న భాధితులు శంకుస్థాపన శిలాఫలకాన్ని ధ్వంసం చేసేందుకు యత్నించి పక్కనే ఉన్న రేకుల పందిరిని పడేసిన విషయం తెలిసిందే. అక్కడికి చేరుకున్న పోలీసులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసి శాంత పరచిన విషయం కూడా తెలిసిందే. దీంతో ఈ గొడవ కొంత సద్దుమణిగిందని అనుకుంటుండగానే ఆదివారం మళ్లీ ఆందోళనకు దిగిన బాధిత గిరిజన కుటుంబాల మహిళలు శిలాఫలకాన్ని పూర్తిగా తొలిగించారు. ఈ విషయాన్ని అక్కడున్న కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఉద్యోగులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న





పోలీసులను చూసిన భాధితులు పురగుమందు డబ్బాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించామని, కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను అధికారులకు అందజేసి తదుపరి చర్యల గురించి రోజుల తరబడిగా తిరుగుతున్నా ఎవరు పట్టించుకోని పరిస్థితుల్లో తాము ఈ ఆందోళనకు దిగామని విలపిస్తూ తెలిపారు. తమ భూములు తాము దున్నుకోవడానికే శిలాఫలకం తొలిగించామన్నారు. తమను బలవంతంగా ఈ భూముల నుండి పంపించాలని ప్రయత్నిస్తే తమకు ఆత్మహత్యే శరణ్యమన్నారు. ఇప్పటికే తాము అధికారులతో విసిగి వేసారిపోయామన్నారు. ఇదిలా ఉండగా జరిగిన సంఘటనపై కాంట్రాక్ట్ కంపెనీ ఉద్యోగులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించగా ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ ద్వారా తమకు ఫిర్యాదు రావాలని పోలీసులు తెలిపినట్లు తెలిసింది. ఆదివారం రాత్రి పిఎస్‌కు చేరుకున్న ప్రిన్సిపాల్ జరిగిన సంఘటనపై ఫిర్యాదుతో తమకు సంబంధం లేదని, కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్లే చూసుకోవాలని చెప్పి వెళ్లినట్లు తెలిసింది. కాగా సోమవారం దీనిపై అధికారులు ఒక క్లారిటీకి వచ్చే పరిస్థితి ఉన్నట్లు తెలిసింది.

# దుర్గామాత ఆశీష్షులు ప్రజలందరికీ ఉండాలి..

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దుర్గామాతకు ప్రత్యేక పూజలు**



**గణపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

అమ్మవారు దుర్గామాత ఆశీష్షులు ప్రజలందరిపై ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం గణపురం మండలకేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు-పద్మ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు. అర్చకులు వినయ్ పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి..

**శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**



**కాటారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

మంథని నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. శనివారం దత్తాత్రేయ ఆలయంలో నిర్వహించిన చండి యాగంలో శ్రీనుబాబు పాల్గొన్నారు. కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో శరన్నవరాత్రుల్లో భాగంగా మూడవ రోజు గ్రామ ప్రజలతో కలిసి చండియాగం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు ప్రకటించారు.

# పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ

**జిల్లాలో పెరుగుతున్న మహిళా ఓటర్ల శాతం**

**జిల్లాలో 487 గ్రామపంచాయతీలు, 4056వార్డులు**

**మొత్తం ఓటర్లు 5,52,192.**

**ఓటర్ల తుదిజాబితా సిద్ధం**



**మహబూబాబాద్, అక్టోబర్6, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణంలో ఎన్నికల అధికారులు ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. గతంతో పోల్చుకుంటే ఈసారి జిల్లాలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. జిల్లాలో మొత్తం 487గ్రామ పంచాయతీలు, 4056వార్డులు ఉన్నాయి. వాటిలో పురుష ఓటర్లు 2,71,927ఉండగా స్త్రీ ఓటర్లు 2,80,240 ఓటర్లు ఉండగా ఇతర ఓటర్లు 25మంది ఉన్నారు. మొత్తంగా జిల్లాలో 5,52,192మంది ఓటర్లు ఉన్నారు. ఇప్పటికే స్థానిక ఎన్నికలకు సంబందించి బ్యాలెట్‌బాక్సులు, ఇతర సామాగ్రిని ఎన్నికల కమిషనర్ సిద్ధం చేసి ఆయా జిల్లాలకు పంపించి జిల్లాలోని స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచారు. ఇప్పటికే ఎన్నికల జాబితాను ఆయా గ్రామాల్లోని పంచాయతీ

| మండలం | జిపిలు | పురుష | స్త్రీ | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1.బయ్యారం | 29 | 18667 | 19424 | 1 | 38092 |
| 2.చిన్నగూడూరు | 11 | 5374 | 5376 | 0 | 10750 |
| 3.దంతాలపల్లి | 18 | 12844 | 13417 | 1 | 26262 |
| 4.డోర్నకల్ | 30 | 16754 | 17196 | 2 | 33952 |
| 5.గంగారం | 12 | 4530 | 4575 | 1 | 9106 |
| 6.గార్ల | 20 | 14927 | 15539 | 1 | 30467 |
| 7.గూడూరు | 41 | 22370 | 23105 | 2 | 45477 |
| 8.కేసముద్రం | 42 | 29101 | 29726 | 0 | 58827 |
| 9.కొత్తగూడ | 24 | 11566 | 12004 | 2 | 23572 |
| 10.కురవి | 55 | 26097 | 27400 | 1 | 53498 |
| 11.మహబూబాబాద్ | 41 | 19174 | 19889 | 6 | 39069 |
| 12.మరిపెడ | 48 | 20250 | 20676 | 0 | 40926 |
| 13.నర్సింహులపేట | 23 | 11975 | 12442 | 2 | 24419 |
| 14.నెల్లికుదురు | 36 | 22983 | 23390 | 3 | 46376 |
| 15.పెద్దవంగర | 26 | 12408 | 12656 | 0 | 25064 |
| 16.తొర్రూరు | 31 | 22907 | 23425 | 3 | 46335 |
| **మొత్తం** | **487** | **271927** | **280240** | **25** | **552192** |

కార్యాలయాలతో పాటు ఎంపిడివో కార్యాలయాల్లో ప్రదర్శించారు. ఇటీవల ఎన్నికల కమిషనర్ జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించినట్లు సమాచారం. గత యెడాదితో పోలిస్తే ఈ యెడాది జిల్లాలో ఓటర్ల సంఖ్య పెరిగింది. పాత మండలాల వారిగా జిల్లాలోని ఓటర్ల వివరాలు:

పాత పద్ధతిలో ఎన్నికలు జరిగితే నవంబర్, డిసెంబర్‌లో గత రిజర్వేషన్‌ల ప్రకారమే జరుగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒక వేళ బిసి గణంకాలు జరిగితే రిజర్వేషన్‌లు మారి వచ్చే నూతన సంవత్సరంలో ఎన్నికలు జరుగవచ్చని రాజకీయ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# జిల్లా ఆర్యవైశ్య మహాసభలో నలుగురికి అవకాశం



**పర్వతగిరి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీలో పర్వతగిరి మండలంలోని దారం పూర్ణచందర్, జిల్లా యూత్ విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిదురాల వేణుగోపాల్, జిల్లా విద్యా విభాగం సెక్రటరీగా దుబ్బ విజయ్, జోనల్ చైర్మన్‌గా దొడ్డ రమేష్‌లను జిల్లా కమిటీని నియమించింది. ఈ మేరకు ఆదివారం వరంగల్‌లోని గోల్డెన్ గార్డెన్స్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర నాయకుల చేత ప్రమాణస్వీకారం చేశారు. ఆర్యవైశ్యుల ఉన్నతికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామమని, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో విధిగా పాల్గొని విజయవంతంగా చేస్తామని నూతనంగా నియమించబడ్డ సభ్యులు తెలిపారు. తమ నియామకాఇకి సహకరించిన జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి గందె శ్రీనివాస్‌గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమంగా గోవులను నిర్బంధించి తరలిస్తున్న నిందితులపై కేసు నమోదు

**ములుగు జిల్లా క్రైమ్, అక్టోబర్ 06, ప్రభాతవార్త :**



ఛత్తీస్‌ఘడ్ నుండి ములుగు జిల్లా కేంద్రం మీదుగా హైదరాబాదుకి అక్రమంగా గోవులు తరలిస్తున్న ముఠా పోలీసులకు పట్టుబడింది. అధికారుల కళ్లు కప్పి అక్రమంగా గోవుల రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులు పోలీసులు అరెస్టు చేశారు. విషయం పూర్వాపరాలలోకి వెళ్లితే ఆదివారం తెల్లవారు జామున జగన్నాధపురం గ్రామంలో పోలీసు బలగాలు విస్తృతంగా వాహనాలు చేపట్టారు. వారి తనిఖీలలో భాగంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఒక బొలెరో వాహనంలో ఆవులను నిర్బందించిన విషయాన్ని పోలీసులు గుర్తించారు. ఛత్తీస్‌ఘడ్ నుండి హైదరాబాద్ గోవధశాలకు ఆ గోవులను తరలిస్తున్నారని తెలుసుకున్నారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులు షేక్ అలీ, షేక్ మొయినుద్దీన్లపై కేసు నమోదు చేశారు. ఈ గోవులను వాటి సంరక్షనార్థం గోశాలకు తరలించడం జరిగింది. అక్రమ గోవుల రవాణా వంటి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని వాజేడు ఎస్సై హరీష్ హెచ్చరించారు.

# గ్రేటర్ నగరంలో అక్రమ నిర్మాణాల జోరు

**మొదటిపేజీ తరువాయి**

విచ్చలవిడిగా సాగుతున్న నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోకపోవడంతో టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరుపై ప్రజలు మండి పడుతున్నారు. తప్పని సరి పరిస్థితుల్లో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కొన్నిసార్లు అక్రమ నిర్మాణాలకు నోటీసులిచ్చి హడావిడి చేసి వెళ్లిపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**మాముళ్ల మత్తులో...**

టిఎస్‌బిపాస్ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా అక్రమంగా పెద్ద భవనాలు నిర్మిస్తున్నా పట్టించుకోవడం లేదు. కొన్ని చోట్ల జిప్లస్ వన్ జి ప్లస్‌టు అనుమతులు తీసుకున్న నాలుగు, ఐదు అంతస్తుల వరకు విచ్చలవిడిగా స్థానిక కార్పొరేటర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులకు మాముళ్లు చెల్లించి వారి ఆదేశాల మేరకు నిర్మాణాలు జరుగుతున్నాయి తెలుస్తోంది. కాగా సామాన్యులు, మధ్య తరగతి వారు నిర్మిస్తున్న చిన్న, చిన్న నిర్మాణాలపై జిడబ్ల్యుఎంసి పరిధిలోని ఆయా సర్కిల్ అధికారులు ప్రతాపం చూపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టిఎస్‌బిపాస్ నిబంధనలకు తూట్లు పొడుస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది విచ్చలవిడిగా అందిన కాడికి దండుకుని చూసి చూడనట్టుగా వ్యవరిస్తున్నారు.

కాశీబుగ్గ సర్కిల్ పరిధిలోని 14, 18, 22, 24, 25, 26, 28 డివిజన్లతో పాటు కొన్ని ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టవద్దంటూ న్యాయస్థానం ఆదేశాలు అమలులో ఉన్నా అక్రమ నిర్మాణాలు మాత్రం యాధావిధిగా సాగుతున్నాయి. అడ్డుకోవాల్సిన సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ ఎసిపి, టిపిఎస్, చైన్‌మెన్‌లు కలెక్షన్లపైనే దృష్టి సారించారనే ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా అక్రమ నిర్మాణాలకు కొంతమంది రాజకీయ నేతల పేర్లు వాడుకుంటున్నారని స్థానిక నాయకులు అండగా నిలుస్తుండడంతో చర్యలు తీసుకునేందుకు సిబ్బంది జంకుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

**మచ్చుకు కొన్ని..**

గిర్మాజీపేటలోని సరస్వతి పాఠశాల లైన్‌లో గల భవనాలు అనుమతులు పొంది పూర్తి అయిన నిర్మాణాలు ఒకేలా.. మండిబజార్ ప్రాంత పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా గృహ నిర్మాణాలు, యథేచ్ఛగా పై అంతస్తులకు అనుమతులతో పని లేకుండా కమర్షియల్ భవన నిర్మాణాలు. గిర్మాజీపేట, లక్ష్మీపురం, గోవిందరాజస్వామి గుట్ట పరిధిలోని విచ్చలవిడిగా అనుమతులు పొందని అక్రమ నిర్మాణాలు. వరంగల్ చౌరస్తా జెపిఎన్‌రోడ్డుకు ఇరువైపులా నిర్మిస్తున్న వాణిజ్య బహుళ అంతస్తుల నిర్మాణాలు బందిలిశెట్టి వీధిలో జమత్ఖాన దగ్గర నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు పొందకుండానే చేపడుతున్న భవన నిర్మాణం ఆటో నగర్ 80 ఫీట్ రోడ్డులో చేపట్టిన, చేపడుతున్న నిర్మాణాల అనుమతులు ఒకలా,, నిర్మాణాలు మరోలా.. నర్సంపేట రోడ్డు తెలంగాణ జంక్షన్ సమీపంలో నిర్మాణం అవుతున్న నాలుగు అంతస్తుల కమర్షియల్ భవనం. లేబర్ కాలనీ, క్రిస్టియన్ కాలనీ, 100 ఫీట్ల రోడ్డు, అబ్బానికుంట ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు.

**సాకులు లేకుండానే తిరస్కరించిన దస్త్రాలు**

హన్మకొండ గోపాల్‌పూర్‌లో ఓ వ్యాపార వేత్త 234 గజాల స్థలంలో భవన నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేయగా రెండు సార్లు ఉద్యోగి పరిశీలించి డబ్బులు ఇవ్వకపోవడంతో కొర్రీలు పెట్టి తిరస్కరించారు.

వరంగల్ కరీమాబాద్ ప్రాంతంలో మధ్య తరగతికి చెందిన ఒకరు 70 గజాల లోపు స్థలంలో అనుమతికి దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి కారణాలు చూపకుండా వారి దస్త్రాలు పక్కన పడేశారు. రంగంపేట ప్రాంత పరిధిలోని గణేష్ నగర్‌లో 240 గజాల స్థలంలో భవన నిర్మాణ అనుమతికి దరఖాస్తు చేసుకోగా అంతర్గత రోడ్డు తనఖా పెట్టలేదనే విషయంలో దాదాపు మూడుసార్లు తిరస్కరించి అనుమతులు ఇవ్వలేదని సమాచారం. ఇలా చెప్పుకుంటే పోతే అనుమతులు పొందిన వారు నిర్మాణాలు ఒకలా చేపడుతూ అసలు పైఅంతస్తులకు అనుమతులు పొందకుండానే నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న సంబంధిత అధికారులు, ఉద్యోగులు మాముళ్ల మత్తులో పడి హోదాను మరిచి చర్యలు తీసుకోవడంలో వెనుకబడిపోయారు.

**ఒత్తిళ్లతోనే ఏమి చేయలేకపోతున్నాం..**

రాజకీయ నేతలు, స్థానిక కార్పొరేటర్లు, ఉన్నతాధికారుల ఒత్తిళ్లతోనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేకపోతున్నామని టౌన్‌ప్లానింగ్ కిందిస్థాయి సిబ్బంది చెబుతున్నారు. పలుమార్లు అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు తాము వెళ్లగా అక్కడికి ఎందుకు వెళ్లారంటూ స్థానిక నాయకులు, పైస్థాయి అధికారులు తమను చివాట్లు పెట్టినట్లు వారు వాపోతున్నారు. సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, తాము ఏమీ చేయలేకపోతున్నామని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిడబ్ల్యుఎంసఇ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే స్పందించి సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై విజిలెన్సు విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వారు కోరుతున్నారు.






## ప్రమాదాలకు నిలయంగా మారిన హన్మకొండ బస్టాండ్ జంక్షన్ రోడ్డు

**బస్టాండును ఆనుకొని కార్పొరేషన్ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు**

**మున్సిపల్, కుడా అధికారుల అండదండలతో రోడ్డుపైనే దుకాణాలు**

**పట్టించుకోని మున్సిపల్, కార్పొరేషన్, కూడా అధికారులు**




**ప్రభాతవార్త- బాలసముద్రం:**

హన్మకొండ బస్టాండ్ జంక్షన్ రోడ్డులో ప్రతి నిత్యం వేలాది బస్సులు ఆటోలు, టూవీలర్స్‌లతో ప్రయాణించే వారి సంఖ్య అధికంగా ఉండి రద్దీ ఎక్కువగా ఉండడంతో బస్టాండ్ జంక్షన్ రోడ్డులో ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. బస్టాండ్ జంక్షన్‌లోని ప్రధాన రోడ్లయిన శ్రీదేవి టాకీస్‌రోడ్డు, నక్కలగుట్టరోడ్, అశోకటాకీస్ రోడ్డు, హనుమాన్ టెంపుల్ రోడ్డు ఇలా నాలుగు రోడ్లు కలిపి జంక్షన్‌లో ప్రతి నిత్యం వేలాది బస్సులు, ఆటోలు, టూవీలర్లపై ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. అయితే బస్టాండ్ నానుకొని మున్సిపల్ స్థలంలో అనేక మంది రోడ్డు ముందుకు డబ్బాలు పెట్టి వ్యాపారం చేయడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆటోలు అధికంగా ఉండి రోడ్లు పక్కనే నిలపడంతో బస్టాండ్‌లోకి వచ్చే ఆర్టీసి బస్సుల డ్రైవర్లు చాలా ఇబ్బందిగా బస్సును నడుపుతున్నారు. గతంలో బస్సులు లోపలికి వచ్చే ప్రాంతంలో రద్దీ ఎక్కువ ఉండటం వల్ల యాక్సిడెంట్లు జరిగాయి. ఈ ఆక్సిడెంట్ వల్ల గత ఆరు నెలలుగా చూస్తే ఈ ప్రాంతంలో ఇద్దరు, ముగ్గురు చనిపోయినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా బస్టాండ్ జంక్షన్ కూడలిలో రద్దీ ఎక్కువగా ఉండటం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి. మరోపక్క రోడ్డు పక్కనే మున్సిపల్ స్థలాల్లో నిబంధనలను విరుద్ధంగా బస్టాండ్ గోడను ఆనుకొని మున్సిపల్ కార్పొరేషన్ రోడ్లలో కొన్ని దుకాణాలు రోడ్డును ఆనుకొని పెట్టడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. బస్టాండ్‌కు వెళ్లి రోడ్డు ప్రతినిత్యం రద్దీతో అధిక వాహనాలు ప్రయాణించే వారితో కూడుకున్నది కాబట్టి తక్షణమే మున్సిపల్ అధికారులు కూడా అధికారులు పట్టించుకోని నిబంధనలు విరుద్ధంగా ప్రమాదాలకు నిలయంగా ఉన్న బస్టాండ్ గోడను ఆనుకొని ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ స్థలంలో నడిచే షాపులను తొలగించి ప్రమాదాలు నివారించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



వరంగల్ వార్త

## గోపా రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కుర్రెముల యాదగిరి

**జనగామ టౌన్, అక్టోబరు 6 ప్రభాతవార్త :**




తెలంగాణ రాష్ట్ర గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జనగామకు చెందిన కుర్రెముల యాదగిరిగౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని నీరా కేంద్రం బంక్వెట్ హాల్‌లో జరిగిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, బీసీ కమిషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, సభ్యురాలు బాలలక్ష్మి, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు తదితర ప్రముఖుల సమక్షంలో గోపా రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ బండి సాయన్న గౌడ్ టీం సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. జనగామ జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కుర్రెముల యాదగిరి ఎన్నికై ప్రమాణస్వీకారం చేయడంపట్ల జనగామ జిల్లాగోపా అధ్యక్షుడు ఎం.అంజనేయులు, ప్రధాన కార్యదర్శి గూడ రాజబోసు, వ్యవస్థాపక అధ్యక్షుడు కన్న పరశురాములు, రాష్ట్ర ప్రధాన సలహాదారు పెద్ది వెంకటనారాయణగౌడ్, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి దేశగాని నాగరాజు తదితరులు హర్షం వ్యక్తంచేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికైన యాదగిరి జనగామ గోపా వ్యవస్థాపక కార్యదర్శిగా 2002నుంచి సంస్థలో పనిచేస్తూ వివిధ బాధ్యతలు, అధ్యక్షునిగా పనిచేసి సమర్థుడైన నాయకునిగా గుర్తింపు పొందారు.

## వేదిక వద్ద ఆగకుండా వెళ్లిన ఎమ్మెల్యే

**నిరాశకు గురైన కాంగ్రెస్ శ్రేణులు**

**కేసముద్రం, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ జన్మదిన వేడుక సంబురాలు పార్టీలోని ఒక వర్గానికి చెందిన వారిని నిరాశకు గురిచేసాయి. పట్టణంలోని రెండు ప్రాంతాల్లో ఇద్దరు నాయకుల ఆధ్వర్యంలో వేరువేరుగా కార్యక్రమాలు ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే మాత్రం ఒక్క చోటనే పాల్గొని వెళ్లిపోవడంతో ఈ పరిస్థితి చోటు చేసుకుంది. మురళీనాయక్ జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరావు ఆధ్వర్యంలో పట్టణంలోని ఉప్పరపల్లి రోడ్డులోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో భారీ ఏర్పాట్లు చేసారు. కాగా పట్టణంలోని రైల్వే ట్రాక్ అవతలి పక్క అంబేడ్కర్ సెంటర్‌లో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీనాయక్ పాల్గొని నేరుగా గూడూరుకు వెళ్లిపోవడంతో ఆయన కోసం పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ఎదురు చూసిన పార్టీ వర్గాలు ఒక్కసారిగా నిరాశకు గురయ్యాయి. ఎమ్మెల్యే తమ వద్ద ఆగకుండా వెళ్లిపోవడంతో వారు ఆవేదనకు గురైనట్లు తెలిపారు. ఈ సంఘటనతో కేసముద్రం మండలంలో కాంగ్రెస్‌పార్టీలోని గ్రూపు రాజకీయం ఒక్కసారిగా బయటపడిందని పట్టణవాసులు మాట్లాడుకోవడం వినిపించింది.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 8న మెగా జాబ్‌మేళా

**జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

**మహబూబాబాద్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8న ఎ.బి ఫంక్షన్ హాల్లో మెగా జాబ్‌మేళ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ త్రెడ్జ్ ఐటి గ్రూమింగ్ ఎక్స్‌లెన్స్ వారి సౌజన్యంతో జాబ్‌మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జాబ్‌మేళాలో కనీసం 40కంపెనీలకు పైగా పాల్గొనడం జరుగుతుందన్నారు. కనీస వేతనం 12వేల నుండి ప్రారంభమవుతుందన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిప్లొమా, ఐటిఐ, డిగ్రీ, ఎంబిఎ, ఎంసిఎ, బిటెక్ అండ్ ఫార్మసి తదితర విద్యార్హతలు కలిగిన యువతియువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్‌మేళాకు హాజరయ్యే విద్యార్థులు వాల్‌పేపర్‌లోని స్కానర్ ద్వారా తమ బయోడెటాను పూర్తిచేసి రిజిస్ట్రేషన్ చేసుకొని బయెడేటా ఫారంతో పాటు అర్హతగల సర్టిఫికెట్స్ జిరాక్స్‌తో హాజరుకావాలని ఎస్పి సూచించారు.

## నేడు ఛలో కలెక్టరేట్‌కు డీజే యజమానుల పిలుపు

*జనగామ టౌన్, అక్టోబరు 6 ప్రభాతవార్త :*



డీజేలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈనెల 7న ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి డీజే యజమానులు పెద్దఎత్తున తరలిరావాలని డీజె అసోసియేషన్ జనగామ జిల్లా సభ్యులు కోరారు. జనగామ జిల్లాకేంద్రంలోని జూబ్లీగార్డెన్‌లో డీజే సౌండ్ సిస్టమ్ గల యజమానులు వారి సమస్యల పరిష్కారం కోసం ఆదివారం సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎన్. అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా వ్యాప్తంగా పన్నెండు మండలాలకు సంబంధించిన డీజే యజమానులు రెండువందల మంది వరకు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీవనోపాధికోసం లక్షలు అప్పులుచేసి డీజెలు కొనుగోలు చేశామని, కానీ గత రెండు సంవత్సరాల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం, పోలీసు వారు డీజేలు పెట్టకుండా ఆంక్షలు విధిస్తూ తమ పొట్టగడవకుండా చేస్తున్నారని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి డీజేలకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఇందుకోసం నేడు (సోమవారం) జనగామ జిల్లా వ్యాప్తంగా ఉన్న డీజే యజమానులు పెద్దఎత్తున కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు గాను హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, డీజె యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు రికవరీ చేసినందుకు సన్మానం

*బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :*



ఏపీజీవీబీ బ్యాంక్ పరిధిలోని గ్రామాలలో బకాయిలు లేకుండా వందశాతం రికవరీ చేసినందుకు గాను ఏవోఏలను సన్మానించారు. కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంక్ బచ్చన్నపేట బ్రాంచ్ నందు సీబీఆర్‌ఎం సమావేశం నిర్వహించారు. ఆలీంపురం గ్రామానికి చెందిన శ్రీ తులసి వీవో కవిత వీఓఏ అన్నెబోయినగూడెం గ్రామానికి చెందిన వెంబరి నాగభూషణంను కూడా బకాయిలు లేకుండా వందశాతం రికవరీ చేసినందుకు గాను బ్రాంచ్ ఆధ్వర్యంలో సన్మానించారు. బ్రాంచ్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ నర్మెట ఏపీఎం రవి, సీసీకుమార్ బచ్చన్నపేట ఏపీఎం నాగేశ్వరరావు, సీసీలు సత్యనారాయణ, నరసింహులు, విజయలక్ష్మి, తిరుమల, బ్రాంచ్ పరిధిలోని వీవోఏలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అన్నా చెల్లెలు

*బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :*

కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అనడానికి నిదర్శనం కొన్నె గ్రామం అంటూ గ్రామానికిచెందిన అన్నాచెల్లెలు నిలిచారు. ఒకే ఇంట్లో అన్నాచెల్లెలు ఇద్దరూ కూడా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన బల్లపద్మ-సోమయ్య కొడుకు మహేశ్‌కుమార్, కూతురు మౌనికలు ఇటీవల విడుదలైన డీఎస్సీ ఎస్‌జీటీ ఫలితాల్లో వరుసగా 5, 15వ ర్యాంకులు సాధించారు. తండ్రి చిన్నప్పుడే చనిపోగా తల్లీ బీడీలు చేసి వీరి ఇరువురిని చదివించగా, ఇద్దరూ కూడా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంపట్ల గ్రామ ప్రజలు ఇరువురిని అభినందించారు.






## ఆరు తరాల కుటుంబీకులు ఒకటైన వేళ

*బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :*

ఆరుత రాల కుటుంబీకులను ఏకంచేసి ఒకే వేదికపై అందరూ కలుసుకొని కుటుంబాల బాగోగులు తెలుసుకొని ఏకమైన సందర్భం ఆదివారం మండలకేంద్రంలోని శ్రీనిధి ఫంక్షన్‌హాల్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే మండలకేంద్రానికి చెందిన బోడకుంటి వంశీకులు గత తాత ముత్తాతల కుటుంబాల సభ్యులను ఏకంచేసి అందరం ఒకే వేదికపై నిలిచి అందరి బాగోగులు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నామని ఈకార్యక్రమానికి ఆయా కుటుంబాల సభ్యులు అయిన బోరకుంటి శ్రీను, బోరకుంటి క్రాంతికుమార్, అనిల్, శశిధర్, పృధ్వీలు ఏకమై తనకుటుంబాలకు సంబంధించిన కుటుంబ సభ్యులను కలుస్తూ చరవాణిలో మాట్లాడుతూ మనమంతా ఒకే కుటుంబానికి చెందిన వారం మనమందరం ఒక దగ్గర చేరి మనకుటుంబాల విషయాలను పంచుకుందామని చెప్పడంతో ఆయా కుటుంబాలకు చెందిన వారందరూ ఆదివారం కలుసుకున్నారు. ఈసందర్భంగా ఆకుటుంబాలలో ఒకరైన మాజీ ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరూ ఇలానే ప్రతీ కుటుంబం కలిసిమెలిసి ఉంటే రాబోయే తరాలకు మనం సందేశాన్ని ఇచ్చినవారం అవుతామని తెలిపారు. కలిసిన వారిలో డాక్టర్ బోడకుంటి రాములు, రిటైరన్డ టీచర్ మల్లయ్య, ప్రభాకర్ తదితర కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఎస్ఐ హమీద్‌ను కలిసిన మాజీ ప్రజాప్రతినిధులు

*బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :*

నూతనంగా బచ్చన్నపేట ఎస్ఐగా విధుల్లో చేరిన ఎస్ఐ హమీద్‌ను



బచ్చన్నపేట సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధులు ఆదివారం కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్య, మండల కోఆర్డినేటర్ ఫిరోజ్, బిఆర్ఎస్‌నాయకులు కొండి వెంకటరెడ్డి, ముశినిరాజు, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆజాం, భాస్కర్‌రెడ్డి, కోనేటి స్వామి, పర్వతం మధుప్రసాద్, మీస శ్రీనివాస్, బందారం వినయ్, నర్సి రెడ్డి, రాజనర్స య్య, ఐలయ్య పాల్గొన్నారు.

## ఎస్ఐ హమీద్‌ను కలిసిన బీజేపీ నాయకులు

*బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలానికి నూతన ఎస్ఐగా ఎస్‌కె.హమీద్‌ను బీజేపీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా హమీద్‌ను శాలువాకప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, మండల సీనియర్ నాయకులు జూకంటి గణేష్, పోతుల వెంకటేశ్, జనగామ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దరాజు, నాయకులు భాస్కర్, నగేష్, మల్లేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## నర్సింహానంద సరస్వతి అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు

*జనగామ టౌన్, అక్టోబరు 6 ప్రభాతవార్త :*




ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యతి నర్సింహానంద సరస్వతి ముస్లింలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ముస్లిం మైనార్టీ డెవలప్‌మెంట్ కమిటీ జనగామ జిల్లా ప్రెసిడెంట్ ఎండి.జమాల్‌షరీఫ్ ఆధ్వర్యంలో ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమ్మె విరమించిన మిషన్ భగీరధ కార్మికులు

*అశ్వాపురం,అక్టోబర్06,ప్రభాతవార్త.*



మండల పరిధిలోని రథంగుట్ట వద్ద నిర్మించిన మిషన్ భగీరథ నీటిశుద్ధి కాంట్రాక్ట్ కార్మికులు వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో గతనెల రోజులుగా వివిధ రూపాలలో తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో శనివారం నుండి నిరవధిక సమ్మెకు పూనుకున్నారు.పండుగల ముందు పల్లెల్లో మిషన్ భగీరథ నీళ్ళురాక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండటంతో స్పందిందిన అధికారులు నాలుగు నెలలుగా పెండింగ్‌లో వుననన వేతనాలను గురువారం లోగా మూడు నెలల వేతనాలు చెల్లిస్తామని ఆదివారం ఎస్ఇ తరపున డిఇ మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చి నిరవధిక సమ్మెను విరమింపజేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఇచ్చిన హామీని అధికారులు అమలు చేయకపోతే మెరుపు సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ చర్చల్లో మిషన్ భగీరథ డిఇ మహేందర్‌రెడ్డి ఎఇ నితిన్ సిఐటియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి,ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాయం నాగరాజు బొల్లు సతీష్ పాయం అనిల్ ఇర్పా లక్ష్మణ్ కార్మికులు పాల్గొన్నారు.

## ఎంఈఓ ను సన్మానించిన ఆదివాసీ ఐక్యవేదిక

*కరకగూడెం,ప్రభాతవార్త*



కరకగూడెం మండలం నూతన విద్యాశాఖ అధికారి గడ్డం మంజూలను ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో ఆదివారం శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి సాంబమూర్తి మాట్లాడుతూ.. నూతన మండలం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా ఆదివాసీ ఆడబిడ్డ ఎంఈఓగా అవకాశం రావడం ఆదివాసీ సమాజం గర్వించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు.జిల్లాలో మారుమూల ఏజెన్సీ మండలమైన కరకగూడెంలో గిరిజన విద్యార్థులు విద్యతోపాటు అన్నిరంగాల్లోను ముందుండేల కృషిచేయాలని తెలిపారు

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**-37 ఏళ్ల అపూర్వ కలయిక**

నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త



పదో తరగతి పూర్తి చేసి ఆపై చదువుల కోసం వెళ్లి పై చదువులు చదివిన అనంతరం వారి వారి జీవన వృత్తులలో తలమునుకలైన స్నేహితులు 37 ఏళ్ల తర్వాత ఆదివారం కలుసుకున్న అపూర్వ సంఘటన నర్సంపేటలో జరిగింది. వివరాల్లోకి వెళితే నర్సంపేటలోని ప్రైవేటు పాఠశాల అయిన వివేకవర్ధిని హైస్కూల్‌లో 1988-89 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు పట్టణంలోని ఎంఏఆర్ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసి కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు గుర్తు పట్టలేని పరిస్థితి ఏదురైంది. చిన్న నాటి మిత్రులు నేడు తండ్రులు, తాతలై కలుసుకొని ఒకరి అనుభవాలను మరొకరు చెప్పుకుంటూ ఆనందంతో పాటు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. 37 ఏళ్ల విరామం తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ ఎంతో ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ గుండం రవికుమార్, సురేష్, కొలిపాక సౌజన్య, కవిత, కళ్యాణిలతో పాటు రమేష్, సుభో దన్‌రావు, గుండం కుమారస్వామి, రవీందర్‌రెడ్డి, రడం శ్రీనివాస్, గిరగాని శ్రీనివాస్, నాంపెల్లి శ్రీనివాస్, సృజన్‌కుమార్, బుస్స ప్రసాద్, కళ్యాణరాముడు, నల్లగొండ కోటి, మహేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఉదయ శ్రీ హైస్కూల్‌లో...: 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో కరస్పాండెంట్ నిమ్మాని జగదీశ్వర్‌ను, శంకర్‌బాబులను శాలువాలతో సన్మానించారు. విద్యార్థులు దామోదర్, నవీన్, శివ, రామ కృష్ణ, కళ్యాణి, మాధురి, లతలు పాల్గొన్నారు.

## కోదండరామ్‌కు పలు సంఘాల నాయకుల వినతులు

నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త



టిజెఎస్ రాష్ట్రాధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరామ్ నర్సంపేటకు వచ్చిన సందర్భంగా పలు సంఘాల నాయకులు సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన భోదన రుసుము వెంటనే ఇప్పించేందుకు కృషి చేయాలని వినతిపత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు జీజుల సాగర్, రామ్మూర్తి,మాచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జి సోల్తి సారయ్య ఆధ్వర్యంలో కామారెడ్డి డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామి మేరకు కుల గణన చేపట్టాలని బీసీ జనాభా దామాషా ప్రకారం 50 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేషంలతో పాటు డా.గోపాల్, డా.జయుడులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ఏబీవీఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు, ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో కోదండరామ్‌కు వినతిపత్రాలు ఇచ్చారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ఎంసిపిఐయు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు.

## పదో వార్డులో దుర్గామాతకు పూజలు

నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

పట్టణంలోని పదో వార్డు పోచమ్మ ఆలయంలో దుర్గామాతకు నాల్గవ రోజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు లలితత్రిపూర సుందరీదేవి అవతారంలో ఉండగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, వేద పండితులు నిశాంత్‌శర్మ, నాగిశెట్టి ప్రణిత ప్రవీణ్, తాళ్లపల్లి కళ్యాణి, యాదమ్మ, కవిత, రమాదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## దాతలు అందించిన సహకారం నిరుపయోగం

చెన్నారావుపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త



జీవితంలో చివరి మజిలీ అయినటువంటి వైకుంఠదామాలకు మృతదేహాలను తీసుకెళ్లడంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు దాతలు అందించిన సహకారం మండలంలోని జల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉండిపోయింది. అంత్యక్రియల వేల గ్రామస్తుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చారు. గరిగే నాగయ్య జ్ఞాపకార్థం అతని మనుమడు గ్రామం మాజీ సర్పంచ్ గరిగే సతీష్ అలాగే మెరుగు మల్లేష్ జ్ఞాపకార్థం అతని కుమారుడు మెరుగు బాబులు వాహనాన్ని కొనుగోలు చేసి గ్రామపంచాయతీకి అందించారు.

**-ఏడాదిగా నిరుపయోగం...:** కాగా ఇట్టి స్వర్గ రథ వాహనం ఏడాది కాలంగా మూలన పడి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. తొలుత ఈ వాహనం గ్రామస్తులకు ఎంతో ఉపయోగపడిందన్నారు. ఇలాంటి వాహనం స్థానిక రైతు వేదిక వద్ద నిరుపయోగంగానే ఉంటుందన్నారు. తాత్కలిక మరమ్మత్తులు చేయించలేని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేసేందుకు ఇతర గ్రామాల నుండి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామపంచాయతీ నిర్వాకం మూలానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ గాని ప్రజా ప్రతినిధులు గాని స్పందించి వాహనం తిరిగే ఉపయోగంలోకి వచ్చేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మహ్మదాపురం కాకతీయ ఆటో యూనియన్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

దుగ్గొండి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మహ్మదాపురం కాకతీయ ఆటో యూనియన్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షునిగా నేదూరి రాజశేఖర్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఉపాధ్యక్షునిగా జనగాం మహేష్, ప్రధాన కార్యదర్శిగా నేదూరు రాజేశ్వర్‌రావు, కోశాధికారిగా మైదం దయాకర్, సహాయ కార్యదర్శిగా కానుగుల స్వామిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్పించే విధంగా చేస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఘనంగా వడ్డె ఓబన్న వర్ధంతి

**-నివాళ్లర్పించిన ఎమ్మెల్సీ కొదండరామ్**

నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర కులస్తుల ఆరాధ్య దైవం వడ్డె ఓబన్న 178వ వర్ధంతి వేడుకలను నర్సంపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరామ్ పాఖాల రోడ్డులో ఉన్న ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం వ్యవస్థాపకులు పుల్లపు సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు బొంత ఐలయ్య, ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఓర్సు అంజలి అశోక్, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా ఇంచార్జి ఓర్సు సారయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్‌కు సన్మానం

దుగ్గొండి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ప్రొఫేసర్ కోదండరామ్‌ను మండలంలోని గిర్నిబావిలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బొనగారి రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ బరువు బాధ్యతలు తీసుకున్న ప్రొఫేసర్ కోదండరామ్ మొదటి సారిగా నర్సంపేటకు వస్తున్న సందర్భంగా గిర్నిబావిలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బందెల సదానందం, పొరపాటి రఘోత్తమ్‌రెడ్డి, అనుముల రమ, డోకుల రమ, దేశినేని సునిత, తోటకూరి లావణ్య, కోరె లక్ష్మి, సంధ్య, సద్ది ఐల్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డిలు పాల్గొన్నారు.

## శ్రీలలితా త్రిపుర సుందరిదేవి అవతారంలో అమ్మవారు

ఖానాపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని శ్రీలలితాత్రిపురసుందరిదేవిగా ప్రత్యేక ఆలంకరణలో ఆచార్యులు పర్వతపు శివశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు శరన్నరవాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ నవీన్‌రావుకు సేవారత్న ఇంటర్నేషనల్ అవార్డు

**-హర్షం వ్యక్తం చేసిన రేగులగూడెం గ్రామ పంచాయతీ ప్రజలు**




*కాటారం, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)*

కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని దేవరాంపల్లికిచెందిన మాజీ సర్పంచ్ నవీన్‌రావుకు(ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో)(బిఎస్ఏ) బహుజన సాహిత్య అకాడమీ నేషనలన మరియు స్టేట్ ప్రెసిడెంట్ నల్ల రాధకృష్ణ, సినీ డైరెక్టర్ ప్రేమరాజ్‌చే బైరగిపట్టెడ తిరుపతి టౌన్ ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా సన్మానం చేసినట్లు ప్రకటించారు. 8వ ఇంటర్నేషనల్ సేవ రత్న అవార్డు కార్య కార్యక్రమంలో పాల్గొని నవీన్ రావు మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..బహుజన సాహిత్యం, బహుజన ఐక్యత అన్ని రంగాల్లో పెద్దపీటం వేస్తానని అన్నారు. అన్ని వేళలో కృషి చేస్తానని చెప్పారు. నాపైన నమ్మకం ఉంచి ఇంత పెద్ద కార్యక్రమంలో నన్ను సన్మాన కార్యక్రమం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాద కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు రేగులగూడెం మాజీ సర్పంచ్ నవీన్ రావు ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకవర్గం యువజన నాయకులు తెప్పల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వార్త ఎఫెక్ట్

**దళారుల దందాపై విజిలెన్స్ విచారణ..?**

**వార్త వరుస కథనాలపై విచారణ**

*భూపాలపల్లి, అక్టోబర్06, (ప్రభాతవార్త)*



భూపాలపల్లి ఏరియాలో అద్దె వాహనాల టెండర్ దక్కించుకున్న వారి నుండి దళారులు దందాను సాగిస్తున్న వైనంపై వార్త జాతీయ దిన పత్రికలో గత రెండు రోజులుగా వస్తున్న వరుస కథనాలకు స్పందించిన సింగరేణి విజిలెన్స్ విభాగంకు చెందిన అధికారులు ఆదివారం విచారణ చేపట్టినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సింగరేణిలో దళారుల దందా, జీఎం కార్యాలయం కేంద్రంగా దళారుల దందా అనే శీర్షికన రెండు రోజులుగా వార్త కథనం వెలువడింది. ఈ విషయంలో ఆదివారం సింగరేణి విజిలెన్స్‌కు చెందిన అధికారులు భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతంలో విచారణ చేపట్టారు. అద్దె వాహనాల టెండర్లను దక్కించుకున్న భూనిర్వాసితుల నుండి దళారులు రూ. 30 వేల చొప్పున వసూలు చేసినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్‌కు చెందిన అధికారులు ఆదివారం స్వయంగా విచారణ కొనసాగించినట్లు సమాచారం. టెండర్‌దారులైన నిర్వాసితులను నేరుగా కలిసి దళారులకు ఇచ్చిన డబ్బుల విషయంలో ఆరా తీసినట్లు తెలిసింది. ఈ క్రమంలో కొంత మంది నిర్వాసితులు తమ ఫోన్ పే నుండి డబ్బులను దళారులకు పంపినట్లు వెల్లడించగా, మరి కొంత మంది నేరుగా డబ్బులను అందజేసినట్లు చెప్పినట్లు తెలిసింది. విజిలెన్స్‌కు చెందిన అధికారులు స్వయంగా నిర్వాసితుల ఇండ్ల వద్దకు పోయి విచారణ జరిపినట్లు సమాచారం. ఈ విషయంలో సింగరేణి ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించి విచారణ జరపాలని విజిలెన్స్‌ను ఆదేశించినట్లు తెలిసింది.

## లారీల అతివేగమే ప్రమాదాలకు కారణమా..?

**-అతివేగాన్ని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ఎవరిది..!**

**-జిల్లాలో వరుస ప్రమాదాలతో వాహనదారుల్లో భయాందోళనలు**

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)*

రోడ్డు మీదికి రావాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని రావలసిన పరిస్థితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొనసాగుతుంది, వివరాల్లోకి వెళితే..భూపాలపల్లి ప్రధాన జాతీయ రహదారిపై వెళ్తున్న కోడ్ ట్రాన్స్పోర్ట్, ఇసుక లారీలు మేమంటే మేము అన్న విధంగా మూడు వరసలతో ప్రధాన రహదారిపై అధిక స్పీడుతో పోటీపడుతున్న సందర్భాలు కొనసాగుతున్నాయి. జిల్లాకేంద్రంలో రోజుకు ప్రమాదాలతో రహదారి నెత్తురోలుతున్నాయి. ఆదివారం జిల్లాకేంద్రంలోని జయశంకర్ బొమ్మ వద్ద సింగరేణి కార్మికుడు తన టూవీలర్ వాహనంపై రోడ్డు దాటుతుండగా అతనిపైకి టిఎస్07యుఈ8879 లారీ అధిక స్పీడ్తో కార్మికుడికి బైక్‌పైకి వెళ్లింది. దాంతో అప్రమత్తమైన కార్మికుడు వెంటనే బైక్‌పై నుండి దూకగా బైక్ లారీ కిందికి వెళ్లింది. కార్మికుడికి స్వల్ప గాయాలు కాగా స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు. భూపాలపల్లి ప్రధాన రహదారిపై ముఖ్యంగా పట్టణానికి ఎంట్రన్స్ నుండి చివరి వరకు లారీల అధిక స్పీడ్‌నీ కంట్రోల్ చేసే వారు లేక వారి ఇష్టారాజ్యంగా రోడ్లపై అధిక స్పీడ్‌తో వెళ్తూ సామాన్యుల ప్రాణాలు తీస్తున్నారు. రహదారుల ప్రమాదాలపై జిల్లా అధికారులు స్పందించి ప్రత్యేక టీం ఏర్పాటు చేసి అధిక స్పీడ్తో వెళ్తున్న వాహనాలపై చర్యలు తీసుకొని జిల్లా ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అపూర్వం..పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*చిట్యాల, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)*



మండలకేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999–2000బ్యాచ్ విద్యార్థులు 10వ తరగతి పూర్తి చేసుకొని 25సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరిగింది. గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ విద్యార్థులు పాఠశాలలో సందడి చేశారు. తమ జ్ఞాపకార్థంగా, ఉన్నత పాఠశాలకు, ఒక కంప్యూటర్, పోడియం, రెండు టేబుల్స్, ఎలక్ట్రికల్ బెల్, హెడ్ మాస్టర్స్ చైర్, వైర్లెస్ మౌత్‌ను బహుకరించారు. పాఠశాలలో విద్యార్థులు సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైర్ మిషన్‌ని రిపేర్ చేయించారు. చనిపోయిన మిత్రుల కుటుంబాలకు 28వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో శిలపాక రాజు, జెట్టి కుమార్, గుర్రం తిరుపతి, క్యాతం సతీష్, ఆకుల నరేష్, పిట్టల రాజు, బుర్ర సురేష్, భాస్కర్, గుండ సురేష్, ఉప్పుల కిరణ్, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ డిస్టిక్ క్రికెట్ టోర్నమెంట్

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సాయి రతనన యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ డిస్టిక్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆదివారం ఫైనల్ ఆటలు ముగిశాయి. గెలుపొందిన క్రీడాకారులకు మాదిరాజు సాయి రతన్ యువసేన వ్యవస్థాపకుల తండ్రిగారైన మాదిరాజు రవికుమార్ ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులను అందించారు. మొదటి బహుమతి 20వేల రూపాయల నగదు మరియు షీల్డ్ కప్, రెండవ బహుమతి 10,000 మరియు షీల్డ్ కప్‌ను మూడవ బహుమతికి 5000రూపాయల నగదును అందించారు. ఆటలో ఉత్తమ క్రీడాకారులకు షీల్డులను అందించారు. వారు మాట్లాడుతూ..గెలిచిన టీమ్‌లకు శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లాల్లో ఉన్న ప్రజలకు అన్ని విధాలుగా సేవ చేయడానికి ముందు ఉంటామని ఈసందర్భంగా మాటిచ్చారు. ఈటోర్నమెంట్ జరగడానికి సహకరించిన సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో రొంటల లింగారెడ్డి, కుతాడి సతీష్, నాగవెల్లి విక్రమ్, బుర్ర మహేష్, బుర్ర కార్తీక్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ**

## గీత కార్మికులకు సేఫ్టీ మోకుల పంపిణీ

*భూపాలపల్లిరూరల్, అక్టోబర్06, (ప్రభాతవార్త)*



భూపాలపల్లిరూరల్ మండలంలోని ఎస్ఎం కొత్తపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికులకు సేఫ్టీ మోకులను తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఎస్ఎం కొత్తపల్లి తాటివనంలో జరిగిన కార్యక్రమంలో సేఫ్టీ మోకులను ఎలా వాడాలో అనే అంశంపై ప్రభుత్వ అధికారుల ద్వారా శిక్షణ ఇప్పించారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ రబ్బాని, కొత్తపల్లి సొసైటి అధ్యక్షులు ఆరెల్లి రఘుపతిగౌడ్, ఉపాధ్యక్షులు నరేష్‌గౌడ్, జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు ఏరుకొండ సంపత్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు బత్తిని శివశంకర్‌గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కొండపాక సాంబయ్యగౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రాంచందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాటాను సవరించాలి

*భూపాలపల్లి, అక్టోబర్06, (ప్రభాతవార్త)*



సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాల్లో వాస్తవ లాభాలను కార్మికులకు ప్రకటించకపోవటం కార్మిక ద్రోహం అని ఏఐసీసీటియు జిల్లా కన్వీనర్ చంద్రగిరి శంకర్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో 4701 కోట్ల లాభాలను ఆర్జించగా అందులో 33 శాతం 1551 కోట్లు కార్మికులకు వాటా కింద చెల్లించాల్సి ఉండగా అందుకు బిన్నంగా 778 కోట్లు చెల్లించటం సరికాదన్నారు. ఈ విషయంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సైతం ప్రతిఘటించకపోవటం పట్ల తీవ్రంగా ఖండించారు. సింగరేణి విస్తరణ కోసం సంస్థ మాయ మాటలు చెప్పి కార్మికుల సొమ్ము 2281 కోట్లను తీసివేస్తుంటే ఆయా సంఘాలు నోరువిప్పటం లేదన్నారు. కార్మికులకు ఇచ్చే 33 శాతం పోగా మిగిలిన 67 శాతం నుండి విస్తరణ కోసం ఖర్చు చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా చేయటం కార్మికులను ద్రోహం చేయటమే అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం 4701 కోట్ల నుండి 33 శాతం కార్మికులకు లాభాల వాటాను చెల్లించాలని చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను అందజేసిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి, అక్టోబర్06, (ప్రభాతవార్త)*

భూపాలపల్లి మంజూర్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలకు చెందిన 48 మంది లబ్దిదారులకు రూ. 10,97,500 చెక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మరిపెడ,అక్టోబర్6,(ప్రభాతవార్త):** జెడ్పిహెచ్ఎస్ ఎల్లంపేట పాఠశాలకు చెందిన 1989–90 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. తాము చదువుకున్న పాఠశాలకు 2లక్షల ఒక వెయ్యి విరాళాన్ని అందజేశారు. ఒకరినొకరు పలకరించుకొని కన్నీటి పర్యాంతం అయ్యారు. తిరిగి మళ్లీ పుట్టినట్లుగా అయిందని పూర్వ విద్యార్థుల సంతోషానికి అవదులు లేవు. ఈ సందర్భంగా అలనాటి గురువులు మేషక్, సట్టు సోమయ్య, ఎల్లంపేట హెడ్మాస్టర్ భాస్కర్‌రావులు మాట్లాడుతూ రక్తసంబంధం కంటే స్నేహ సంబంధం గొప్పదని మనం ఎంత ఎదిగినా చదివిన పాఠశాలను మరువకుండా ఎదిగారని కొనియాడారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా ధ్వంసమైన పాఠశాల సామాగ్రిని తిరిగి పునర్నిర్మించడంలో ఒక్కతాటిపైకి వచ్చి పాఠశాలకు 2లక్షల ఒక వెయ్యి రూపాయలను అందించాలని నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయం ఆనందించదగ్గ విషయం అని గురువులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవీందర్, రమేష్, రాము, రామచంద్రు, గోపాల్, దశరథ, మల్సూర్, బాలాజి, ముత్తయ్య, అర్జున్‌సింగ్, హేమలత, అలివేలు, రాధ, జయమ్మ, పద్మ, నర్సయ్య, రమేష్, వెంకన్న, రాములు, శ్రీలక్ష్మి, జ్యోత్స్న, లక్ష్మి, సులోచన, అరుణ, కళావతి, యాకుబ్, శ్రీనివాస్, అమర్‌సింగ్, వెంకన్న, వెంకటాచారి, రమేష్, వెంకటనర్సు, జెవివి రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## తిమ్మంపేటలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



**దుగ్గొండి, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)** మండలంలోని తిమ్మంపేట శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లలితత్రిపుర సుందరి అవతరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజారులు రాము, భరద్వాజ్ భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ మరిపెడ మండల కన్వీనర్‌గా నవీన్‌కుమార్



**మరిపెడ,అక్టోబర్6,(ప్రభాతవార్త):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరిపెడ మండల అధ్యక్షులుగా బుర్హాన్‌పురం గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ నవీన్‌కుమార్‌ను ఎమ్మార్పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం నియమించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాల నుండి ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ జాతీయ ఉద్యమంలో తనకంటు ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకొని ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ తనకు అప్పగించిన ఈ బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన మందకృష్ణ మాదిగతో పాటు సహకరించిన గుగ్గిళ్ల పీరయ్య, దుప్పెల్లి అనిల్, శాగంటి రమేష్, పొలెపాక ప్రవీణ్, ఐరుగు రవి, జినక స్వామి, రంగన్న, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, మధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహాత్మగాంధీ ఆశయాలు కొనసాగించాలి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్6,(ప్రభాతవార్త):**



జాతిపిత మహాత్మ గాంధీ ఆశయాలను కొనసాగించాలని స్వతంత్ర్య సమరయోధులు నూకల లింగారెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి నెల మొదటి ఆదివారం జరుపుకునే అమరుల నివాళి కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహింసా మార్గంలో తెల్లదొరలను తరిమికొట్టి భారతదేశానికి స్వతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. అలాంటి వారి ఆశయాలను కొనసాగిస్తూ నేటి యువత ముందుకు సాగాలన్నారు. స్వతంత్ర సమరయోదుల సంఘం రాష్ట్ర ప్రతినిధి సింగు రమేష్, నాయకులు చిలుకపల్లి ముత్తిలింగం, సుభద్ర దేవి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**దుగ్గొండి, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)** మండలంలోని రేకంపల్లి గ్రామానికి చెందిన సొల్లేటి మల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం మృతురాలి పార్థీవ దేహానికి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మాజీ సర్పంచ్ ఇమ్మడి యుగేందర్, నర్సింహస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మగుడిలో వైభవంగా అమ్మవారి ఉత్సవాలు

### - శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 6 - (ప్రభాతవార్త):** మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నాల్గవ రోజు రుత్వికులు, దేవస్థాన అర్చకులచే ఉదయం ప్రాత:కాలార్చన, శ్రీలక్ష్మీగణపతి అనుష్ఠానం, వేదపారాయణ, నవగ్రహజపములు, శ్రీ సూక్తమన్య సూక్తపారాయణములు, సప్తశతి పారాయణం, శ్రీచక్రార్చన, సూర్య నమస్కారాలు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. నాల్గవ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ లలిత త్రిపుర సుందరీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. సోమవారం నాడు అమ్మవారు మంగళగౌరీ దేవిగా దర్శనమివ్వనున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**ములకలపల్లి, అక్టోబర్ 06 (ప్రభాతవార్త):** అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం ములకలపల్లి మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని సీతారాంపురం పంచాయతీ అన్నారం గ్రామంలో పొడియం నారాయణ ఇటీవల మరణించగా ఆదివారం జరిగిన నారాయణ దశదిన కార్యక్రమంలో మెచ్చా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. అక్కడ నుండి మూకమామిడి పంచాయతీ మగరాలగుప్ప గ్రామంలో గడ్డం వీరమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన మెచ్చా ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, కీసరి వెంకటేశ్వర్లు, గడ్డం నతానిల్, గడ్డం భవాని, గంగవరపు సుధాకర్, తాటి రవి, భూక్యా ధర్మ, బొర్రా సుధాకర్, సాడె శ్రీను, శివయ్య, రాజారావు, దుర్గారావు, రామకృష్ణ, వీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులను ప్రధాన రహదారిపై నిర్లక్ష్యం వదిలేయకండి

### - ఎస్సై రాణా ప్రతాప్



**జూలూరుపాడు, అక్టోబర్ 6 - (ప్రభాతవార్త):** మండలంలోని పశువుల యజమానులు, రైతులు తమ పశువులను రాత్రి సమయాల్లో రోడ్లపై నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఒక్కోసారి వేగంగా వెళ్లే వాహనాలు పశువులను ఢీకొట్టడం వల్ల ప్రమాదానికి గురవుతున్నాయని జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ సూచించారు. మూగజీవాలు కూడా మృత్యువాత పడుతున్నాయని, ఒకవైపు మూగజీవాలు ప్రాణాలు పోవడం, మరోవైపు వాహనాలు ప్రమాదానికి గురికావడం, వాహనదారులు, ప్రయాణీకుల ప్రాణాలకు అపాయంగా మారుతుందని, పశువుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. తమ పశువులను రోడ్లపై వదిలేసి నిర్లక్ష్యం వ్యవహరించడం కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. ఒడల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్‌రోడ్, పాపకొల్లు క్రాస్‌రోడ్, వినోభానగర్, జూలూరుపాడు, వెంగన్నపాలెం, సాయిరాంతండా, దండుమిట్ట తండా, పడమటి నర్సాపురం, మాచినేనిపేట తండా, కొమ్ముగూడెం గ్రామాలకు చెందిన రైతులు తమ పశువులను రహదారులపై వదిలివేయవద్దని, అలా వదిలిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మురళీనాయక్ జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్,అక్టోబర్6,(ప్రభాతవార్త):**



మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ జన్మదిన వేడుకలను ఆదివారం పార్టీ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గణపురపు అంజయ్య, రాజు, శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫారముల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలి.

**తొర్రూరు,అక్టోబర్ 06,(ప్రభాతవార్త),** తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక దుబ్బ తండాలో గృహాలకు విద్యుత్తును అందించడానికి విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే మార్గంలో ఒక ట్రాన్స్ఫారమును అదేవిధంగా ఎస్టి హాస్టల్ వద్ద మరొకటి ఏర్పాటు చేశారు.కానీ దాని చుట్టూ కంచెను ఏర్పాటు చేయకుండా వదిలేశారు.చుట్టుపక్కల ఉన్నటువంటి చిన్న పిల్లలు,పశువులు ప్రజలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్నందున వెంటనే విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ఫారములకు ఇనుపకంచెను ఏర్పాటు చేయాలని స్థానిక తండావాసులు హాస్టల్ విద్యార్థులు కోరుచున్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే డా.మురళీనాయక్ జన్మదిన వేడుక

నెల్లికుదురు, అక్టోబర్ 5,(ప్రభాతవార్త



మండల కేంద్రంలోని భస్టాండ్ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ జన్మదిన వేడుకను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించి, గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించిన అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో దాదాపు 15వందల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్యపాల్‌రెడ్డి,బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్,కాసం రంజిత్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్‌తోపాటు వివిధ గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి మాజీ సర్పంచ్ స్పందన

### వరదతాకిడికి గురైన రోడ్డుకు మరమత్తులు

దంతాలపల్లి,అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని దాట్లగ్రామం అర్‌అండ్‌బి రోడ్డు ఇటీవల కురిసిన ఆకాల వర్షాల వరదతాకిడికి గురికావడంతో వార్తపత్రికలో వచ్చిన కథనానికి స్పందించి మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ శనివారం స్వంత ఖర్చులతో జేసిబి సహాయంతో రోడ్డుపై ఉన్నటువంటి గుంతలను పూడ్చివేయడంతోపాటు రోడ్డుకు ఇరువక్కల ఉన్న కంపచెట్లను తొలగించడంతో వాహనదారులకు ఇబ్బంది తొలగినట్లైయింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో కెనాల్‌కాలువ ఉదృతంగా రావడంతో కట్ట తెగి రోడ్డు పక్కన ఉన్న రైతుల పంటపొలాలకు ఇబ్బంది తలెత్తిందన్నారు.అర్‌అండ్‌బి అధికారులకు గత ప్రభుత్వం ఆయాంలో ఎంతమొత్తుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డా.రామచంద్రునాయక్ ప్రత్యేక చొరువ,అర్‌అండ్‌బి అధికారులు శ్రద్ధ వహించి తక్షణమే కాలువకట్టుపై సిసిని నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొమ్మినేని లక్ష్మన్,నర్కటి మనోజ్,సయ్యద్,జాంగిర్,మాజీ ఎంపిటీసి బానోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న ఎమ్మార్పిఎస్ నిరసన

నెల్లికుదురు,అక్టోబర్ 6, ప్రభాతవార్త

ఉద్యోగ నియమాకాలతోపాటు ఎస్సీ వర్గీకరణ చేపట్టకపోవడంపై జిల్లా కేంద్రంలో ఈనెల 9న ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో బారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్ల అనిల్‌కుమార్ తెలిపారు.ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ సమావేశాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా,డిఎస్సీ ఉద్యోగ నియామకాలు చేపట్టడం మాదిగలను మోసం చేయడమే అన్నారు.మందకృష్ణ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు,కార్యక్రమానికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుల్ల వివేక్,మందపాటి విజయ్, యాలాద్రి, సరేష్, యశ్వంత్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## నువ్వెంతంటే నువ్వెంత నాయకుల ఢీ

### ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలో బగ్గుమన్న వర్గపోరు

ఇనుగుర్తి, అక్టోబర్ 5,(ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ జన్మదిన వేడుకలను నిర్వహించగా,స్వయంగా తానే హాజరై జన్మదిన కేకును కట్‌చేసి స్వీట్లను పంచారు.కాని మండల కేంద్రంలో జన్మదిన వేడుక జరుగుతుండగానే మండలంలోని ఓ గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుక విషయమై నువ్వెంతంటే నువ్వెంతని ఢీ..అంటే ఢీ అనేరీతిలో పరిస్థితి నెలకొనడంతో ఎప్పటినుండో ఉన్న వర్గపోరూ ఒక్కసారిగా బైయటపడినట్లైయింది. పరిస్థితిని గమనించిన పోలీసులు ఇరువర్గాలను ఎస్సై మురళీధర్‌రాజు చొరువతో శాంతింపచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ...జిల్లా ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మండలానికి సంబంధించిన కార్యాలయాల ఏర్పాటుకు వినతిపత్రం అందచేశామని,వారు సానుకూలంగానే స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు,వివిధ గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నియమకాల్లో మాటతప్పిన ప్రభుత్వం

దంతాలపల్లి,అక్టోబర్ 6, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఉద్యోగ నియమకాల్లో మాట తప్పిందని ఎమ్మార్పిఎస్,ఎంఎస్‌వి జిల్లా అధ్యక్షులు పూలేపాక అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు మిదుతపల్లి వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఈనెల జిల్లా కేంద్రంలో నల్లబ్యాడ్జీలతో ఎమ్మార్పిఎస్ ఆద్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రప్రభుత్వం ఇప్పటికైన ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగా సాదించుకున్న వర్గీకరణను అమలు చేయకుండా జాప్యం చేయడం సమంజసం కాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు పంతం విజేందర్,వెంకటమల్లు,నురుగు వెంకన్న,ఎస్ ఆనందరావు,రమేష్,వెంకన్న,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ వారి మందిరంలో కొనసాగుతున్న దేవీ నవరాత్రులు

చుంచుపల్లి, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:



మండలంలోని బాబుక్యాంప్ (చిన్నక్యాంప్) లో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి మందిరంలో దేవీశరన్నవరాత్రి ఉత్స వాలు కొనసాగుతున్నాయి. మూడో రోజు వేదమాత గాయత్రిదేవీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.,ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు దేవీనవరాత్రులు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. స్థానిక భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

# తొర్రూరు వార్త

## ఐక్యతతోనే గీత కార్మికుల సమస్యల పరిష్కారం.

తొర్రూరు,అక్టోబర్ 06,ప్రభాతవార్త



ఐక్యతతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్,కౌండిన్య సహకార పరపతి సంఘం గౌరవ అధ్యక్షులు చామకూరి ఐలయ్య గౌడ్ అన్నారు.ఆదివారం మండలంలోని వెలికట్ట శివారులో ఉన్న వికాస్ పాఠశాలలో కౌండిన్య సహకార పరపతి సంఘం 11వ వార్షికోత్స వం ఆ సంఘం అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గైడ కులస్తులు ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు.అనంతరం సంఘంలోని ప్రమోషన్ పొందిన,వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన కౌండిన్య సహకార పరపతి సంఘం సభ్యులు,ఉపాధ్యాయులు పెరుమాండ్ల రమేష్ గౌడ్,రాయిపల్లి యాకయ్య గౌడ్,అడ్వకేట్ బండపల్లి వెంకన్న గౌడ్,10వ తరగతిలో వదిక పది సాధించిన నాగపురి హంసిక గౌడ్,ఎల్‌ఐసిలో ఉడుగుల రాజ్‌కుమార్ గౌడ్‌లు ప్రతిభ పొందారు.దీంతో వారిని పురస్కారాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కౌండిన్య సహకార పరపతి సంఘం ప్రధాన కార్యదరి ్శ కుంభం మహేష్ కుమార్ గౌడ్,కోశాధికారి పరిధిల వెంకటేశ్వర్లు గౌడ్,కంఠమహేశ్వర పరపతి సంఘం అధ్యక్షులు నిమ్మల శేఖర్ గౌడ్,ఉపాధ్యక్షులు గట్టు కమలాకర్ గౌడ్,కార్యదర్శి పెరుమాళ్ళ రవి గౌడ్,గౌరవ సలహాదారులు మోడం వెంకన్న,బత్తిని సమ్మయ్య గౌడ్,కొయ్యడ కుమారస్వామి గౌడ్,చిరగాని రమేష్ గౌడ్,కార్యవర్గ సభ్యులు పెద్దగాని నాగరాజు గౌడ్,ముత్యం వెంకన్న గౌడ్,మరియు కౌండిన్య సహకార పరపతి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

తొర్రూరు,అక్టోబర్ 06,ప్రభాతవార్త

రెండు దశాబ్దాల క్రితం ఒకే కళాశాలలో చదివిన విద్యార్థులు ఒక్కచోట చేరి సందడి చేశారు.పాత జ్ఞాపకాలను నెమరు వేసుకేన్నారు.ఆదివారం డివిజన్ కేంద్రంలో 2001-04 బ్యాచ్ సమత డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఆడిన ఆటలు,పాడిన పాటలు, తరగతి గదిలో చేసిన అల్లరి,ఉపాధ్యాయులతో అనుబంధం, పెంచుకున్న స్నేహ సంబంధాలను నెమరు వేసుకున్నారు.అనంతరం పాఠాలు చెప్పిన గురువులైన బుర్రి వెంకన్న,రామ్మూర్తి గురువులను ఘనంగా సత్కరించారు.ఎన్నేళ్లు గడిచినా స్నేహ పరిమళాలు వాడిపోవని, స్నేహబంధం కలకాలం నిలిచి ఉంటుందని పూర్వ విద్యార్థుల అభిప్రాయపడ్డారు. పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి సమాజ ఉపయోగ కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణమని గురువులు పేర్కొన్నారు.ప్రతి ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి స్నేహ బంధాలను పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థు లు మనోజ్ కుమార్,చీకటి వీరన్న, హైమావతి,సరస్వతి,స్వప్న శ్రీ,సరిత, మౌనిక, భవాని, రూపారెడ్డి, స్రవంతి, మహేష్, శ్రీనివాస్, రజనీకాంత్,అశోక్,వీర్య నాయక్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన గ్రామాలకు పండుగ చీరలొచ్చేసాయ్

గూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



బతుకమ్మ, దసరా ఉత్సవాల నేపథ్యంలో గిరిజన ప్రాంతాలలోని మహిళలకు పంపిణి చేసేందుకు విడుదల చేసిన చీరెలు మండల కేంద్రానికి చేరుకున్నాయి. మండలంలోని 18 ఏజెన్సీ గ్రామపంచాయతీల పరిధిలోని పొదుపు సంఘాల మహిళలకు వీటిని పంపిణి చేయనున్నట్లు తెలిసింది. ఈ గ్రామపంచాయతీల పరిధిలోని 756 మహిళ పొదుపు సంఘాలలోని మహిళల కొరకు మొత్తం 11583 చీరెలు కేటాయించగా తొలివిడతగా ఆదివారం 3వేల చీరెలు మండల కేంద్రానికి చేరినట్లు అధికారులు తెలిపారు. చీరెల మూటలను అధికారులు గూడూరు గ్రామపంచాయతిలో డంప్ చేసి పంపిణికి సిద్దంగా ఉంచినట్లు తెలిసింది. కాగా ఐటిడిఎ పరిధిలోని గ్రామాలకు చెందిన గిరిజన గిరిజనేతర మహిళలకు ఆయా గ్రామాల్లోని ఎస్‌హెచ్‌జిల ద్వారా ఈ చీరెలు పంపిణి చేయనున్నట్లు ఎపిఎం రవీందర్ తెలిపారు. ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు, సిసిలు, విఓఎల ఆధ్వర్యంలో పండగ ముందే చీరెలను పంపిణి చేయనున్నట్లు తెలిపారు. పొదుపు సంఘాల మహిళలకు పంపిణి చేయగా ఇంకా చీరెలు మిగిలితే ఆ గ్రామాల్లోని పొదుపు సంఘాలకు చెందని ఎస్టీ మహిళలకు అందజేయనున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంపిణికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తొలివిడతగా వచ్చిన చీరెలను సిసి రమేష్, అకౌంటెంట్ జ్యోతిలు ఆధ్వర్యంలో గూడూరు గ్రామపంచాయతి కార్యాలయం వద్ద డంప్ చేయించారు. ఇక్కడి నుండే వేరే గ్రామాలకు చీరెలను తరలించనున్నట్లు తెలిపారు.

# కేసముద్రంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుక

### పంచాయతి, ఆశ వర్కర్లకు చీరెల పంపిణి

కేసముద్రం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ జన్మదిన వేడుకలను ఆదివారం కేసముద్రంలో ఘనంగా నిర్వహించారు. స్వయంగా ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. భారీ పూలమాలలతో సత్కరించారు. స్టేషన్ కేసముద్రం, అమీనాపురం, సబ్‌స్టేషన్‌తండా గ్రామపంచాయతీలకు చెందిన మహిళా పంచాయతి కార్మికులకు, ఆశ వర్కర్లకు ఎమ్మెల్యే మురళీనాయక్ చేతుల మీదుగా చీరెలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ముదిగిరి సాంబయ్య, తరాల వీఏష్, బాదావత్ పవన్, మిట్టగడుపుల, యాకుబ్, జూకంటి కుమారస్వామి, కళ్లె శ్రీనివాస్‌రెడ్డి, మాసాడి శ్రీనివాస్, సామ సుధాకర్‌రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీరాములు, కొమురయ్య, వీరారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మురళీనాయక్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కేసముద్రంకు చెందిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ పాల్గొని రక్త దానం చేసారు. ఎమ్మెల్యే దంపతులను గజమాలతో సత్కరించారు.

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేయాలి

కేసముద్రం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కమ్యూనిస్టులు నిరంతర పోరాటాలు చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బల యాకుబ్‌రెడ్డి అన్నారు. పార్టీ కేసముద్రం టౌన్‌శాఖ మహాసభను ఆదివారం నిర్వహించగా అందులో పాల్గొన్న యాకుబ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ దేశ లౌకిక వ్యవస్థను, సమగ్రత, సమైక్యతలను కాపాడడంలో కమ్యూనిస్టులుగా మన వంతు కర్తవ్యం నిర్వహించాలన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. హైడ్రా పేరుతో హైదరాబాద్‌లోని ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని డిమాండ్ చేసారు. అనంతరం నిర్వహించిన పార్టీ టౌన్‌శాఖ ఎన్నికలో అధ్యక్షుడిగా జల్లే జయరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశానికి ముందు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మార్తినేని పాపారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు చాగంటి కిషన్, మోడెం వెంకటేశ్వర్లు, అల్పుగొండ సావిత్ర, కావటి నరసయ్య, గొడిశాల వెంకన్న, కేశ్య, ఎల్లయ్య, జలంధర్, లక్ష్మయ్య, రాంబాబు పాల్గొన్నారు.

# రంగుమారిన మంచినీరు

### మారని ఫిల్టర్‌బెడ్ అధికారుల తీరు

పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 06, ప్రభాతవార్త

వరంగల్ నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఇంజనీర్లను తరుచూ ఆదేశిస్తూనే ఇటీవల దేశాయిపేట ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అయినా క్షేత్రస్థాయిలో మార్పు రాలేదు. వరంగల్ నగరంలోని పోచమ్మమైదాన్ డాక్టర్స్ కాలనీ రఘునాథ్‌పూరి మరి వెంకటయ్య కాలనీ, ఎల్బీనగర్, పాపయ్యపేట, ఓఎస్ నగర్, రఘునాథ్ కాలనీ, రామన్నపేట, పెద్దమోరీ తదితర కాలనీలో కొన్ని రోజులుగా కార్పొరేషన్ నల్లాల ద్వారా కలుషితమైన తాగునీరు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. నగరంలో కలుషితమైన నీరు సరఫరా అవుతున్నాయని స్థానికులు ఇటీవల బల్దియాలోని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా ఉన్నతాధికారులు పట్టించుకోలేదు. దీంతో కలుషిత నీరు తాగిన ప్రజలు జలుబు, గొంతునొప్పి, జ్వరాలతో బాధపడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా బల్దియా పెద్దలు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఫిల్టర్ బెడ్ ద్వారా శుద్ధమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.



## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# ఎమ్మెల్యే పుట్టినరోజున రక్తదాన శిబిరం వర్షంలోనే జన్మదిన వేడుకలు

గూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే జన్నదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాట్లు చేసారు. కేసముద్రం నుండి విచ్చేసిన ఎమ్మెల్యేను పాకాల వాగు వద్ద స్వాగతించిన కాంగ్రెస్ శ్రేణులు ప్రధనా రహదారి గుండా బస్టాండ్ సెంటర్ వరకు ఊరేగింపుగా వచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై స్థానిక కాంగ్రెస్ నాయకుల సమక్షంలో మురళీనాయక్ భారీ కేక్ కట్ చేయగా అందరు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల వారీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేను సన్మానిస్తున్న క్రమంలో ఒక్కసారిగా వర్షం కురిసింది. దీంతో అక్కడ ఈ కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేసారు. కాగా బస్టాండ్ సమీపంలోనే ఉన్న సిహెచ్‌సిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా వర్షంలోనే పార్టీ నాయకుల సహాయంతో అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే శిబిరాన్ని ప్రారంభించారు. . ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, చంటి స్వామి, ఎఎంసి వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, వీరస్వామి, యాకయ్యలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాలత్రిపుర సుందరిగా పూజలందుకున్న దుర్గామాత

గూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాల్గవరోజు ఆదివారం నాడు దుర్గామాత బాలత్రిపుర సుందరి రూపంలో భక్తుల పూజలందుకుంది. గూడూరులోని సనాతన శివాలయంలో ఆ ఆలయంలోని అమ్మవారి విగ్రహానికి పూజలు నిర్వహిస్తుండగా, సాయిబాబా మందిరంలో, ప్రధాన రహదారిపై ఓ బేకరీ సమీపంలో దుర్గామాత విగ్రహాలు ఏర్పాటు చేసి నిత్యపూజలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, తీగలవేణి గ్రామాల్లో కూడా ఈ వేడుకలు జరుగుతున్నాయి. కాగా ఆదివారం అమ్మవారిని బాలత్రిపుర సుందరిగా అలంకరించి పూజలు నిర్వహించారు. గూడూరులోని నర్సంపేట రోడ్డులోని దుర్గా బేకరి వద్ద నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం స్థానిక దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలతో పాటు సిఐ బాబురావు, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఉత్సవ నిర్వాహకులు, భవానీ దీక్షా స్వాములు పాల్గొన్నారు.

# పల్లెల్లో అందని పశువైద్యం..

## మూగజీవాల పరిస్థితి దయనీయం

## నాటువైద్యులను ఆశ్రయిస్తున్న రైతులు

## పట్టించుకోని పాలక, అధికారగణం

**బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :**
పల్లెల్లో పశువులకు వైద్యం అందడంలేదు... పశువైద్యశాలలు ఎప్పుడూ మూసే ఉంటున్నాయి.. ఒకవేళ తెరిచినా సిబ్బంది కొరతతో వైద్యసేవలు అందడం లేదు. మూగజీవాలకు వ్యాధులుసోకితే వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరువు పరిస్థితులు నెలకొన్నా తాగునీరు పశుగ్రాసం కొరత ఏర్పడ్డా తమ పశువులను కాపాడుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్న రైతులకు పశువైద్యం అందించడంలో మాత్రం తలకు మించిన భారమవుతున్నది. వ్యవసాయం పశుపోషణే ప్రధాన జీవనాధారంగా జీవనం సాగిస్తున్న గిరిజనులకు పశువైద్యం అందడంలేదు. మండలంలో పశుసంపద ఎక్కువగా ఉన్నా బచ్చన్నపేట, పోచన్నపేట, కేసిరెడ్డిపల్లి, పడమటికేశ్వాపూర్, కట్కూరు గ్రామాల్లో మాత్రమే పశువైద్యశాలలున్నాయి. ఐదారు ఏళ్లనుంచి డాక్టర్లు, సిబ్బంది లేక మూతపడటమో ప్రైవేటు అటెండర్ వైద్యం అందించి మూగ జీవాల చావుబతుకులను రైతుల అదృష్టానికి వదిలేయడమో జరుగుతుంది. బచ్చన్నపేట పశుసంపద పుష్కలంగా ఉన్న పశువైద్యశాలకు సిబ్బంది సమకూరుస్తామని చెప్పి అక్కడున్న వైద్యులను బదిలీచేశారు. వచ్చిన వైద్యులు వేరే ప్రాంతానికి వెళ్లినట్లు సమాచారం. ఇప్పటికే మండలంలో 80శాతం సిబ్బంది కొరత ఉంది. పశుసంపదకు అనుగుణంగా మండలంలో 12వైద్యశాల లుండాల్సి ఉండగా



ఐదుమాత్రమే ఉన్నాయి. పడమటికేశ్వాపూర్, బచ్చన్నపేటలో డాక్టర్ కాంపౌండర్, అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐదేళ్ల క్రితమే మండలంలో పలు గ్రామాల్లో పశువైద్యశాలల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినా ఇప్పటివరకు ఎలాంటి మంజూరు లభించలేదు. ప్రతి 5వేల పశుసంపదకు ఒక వైద్యశాల ఉండాలనే నిబంధనను పట్టించుకొన్న నాథుడే లేరు. మండలంలో 24వేల తెల్లజాతి పశువులు, 13వేల నల్లజాతి, 35వేల గొర్రెలు, 11వేల మేకలు ఉన్నట్లు పశుగణనాలు తెలుపుతున్నాయి. పశుసంపద ఎక్కువగా ఉన్న వైద్యశాల నుంచి కాంపౌండర్‌గా డిప్యూటేషన్‌పై వెళ్లడం అధికారుల అండ, రాజకీయ నాయకుల పైరవీల ఫలితమేనని రైతులు ఆరోపిస్తున్నారు. పశువుల పోషణ విషయంలో కరువు కాలంలోనూ ఎంతగానో కష్టపడి పశువులను కాపాడుకున్న రైతాంగానికి పశువైద్య సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుంది. గత రెండునెలల్లో పాముకాటుతో ఇప్పటివరకు మండలంలో 20వరకు పశువులు మృత్యువాత పడ్డాయి. రైతుల సమస్యలపై దృష్టిసారించి తమ పశువులకు సకాలంలో వైద్యం అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పశుపోషకులు కోరుతున్నారు.





# విహార యాత్రలో విషాదం

మొదటిపేజీ తరువాయి



విషయం తెలుసుకున్న పోలీసులు జాలర్లను తీసుకొని వెళ్లి గాలించగ మృత దేహం దొరికినట్లు ఆయన తెలిపారు. మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి బాబాయి బండారి మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

**అధికారుల విజ్ఞప్తులు పెడచెవిన పెడుతున్న పర్యాటకులు :**

మండలంలోని పోలీస్ శాఖ అటవీ శాఖ అధికారులు చేస్తున్న హెచ్చరికలు విజ్ఞప్తులను పెడచెవిన పెట్టడమే వారికి శాపంగా మారుతుంది. ఇప్పటికే కొంగాల జలపాతంలో సుమారు 8 మంది చనిపోగా బోగత జలపాతంలో 23 మంది చనిపోయారు ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ వారు ఎన్ని చర్యలు తీసుకున్న పర్యాటకులు నిర్లక్ష్యంగా జలపాతంలోకి దిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. పోలీసుల సూచనలు పాటిస్తే ప్రాణాలు విహార యాత్రలకు వచ్చే ప్రాణాలు తీసుకోకుండా వారి కుటుంబాలకు శోకం మిగిల్చారు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**అనుమతి లేని జలపాతాలకు ఎవరు రావొద్దు**

**సిఐ బండారి కుమార్ :**

మండలంలోని అనుమతి లేని కొంగాల, దూలపురం, మురుమూరు ముత్యంధార, నూగూరు జలపాతాలకు పర్యాటకులు రావొద్దని విజ్ఞప్తి చేశారు. వినోదం విహార యాత్రకు విచ్చేసే పర్యాటకులు తమ కుటుంబాలకు దు:ఖాన్ని మిగిల్చవద్దని కోరారు. పోలీసుల హెచ్చరికలు భేఖాతరు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.



# ఉద్యమకారులకు అండగా ఉంటా

## ఎమ్మెల్సీ ప్రొ. కోదండరామ్

**నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త**
ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రధాన భూమిక పోషించిన ఉద్యమకారులకు ఎల్లవేళలా అండగా ఉండి వారి సమస్యల సాధన కోసం కృషి చేస్తానని టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో ఉద్యమకారుల సభ జరిగింది. ఈ సభకు టిజెఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే జావిద్ అధ్యక్షత వహించారు. సభకు ముందు కోదండరామ్‌కు పట్టణ శివారు అయ్యప్పదేవాలయం వద్ద ఘన స్వాగతం పలికారు అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లర్పించి అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం 1969లో జరిగిన తొలిదశ ఉద్యమం కంటే మలిదశ ఉద్యమం ఎంతో చారిత్రాత్మకమైనదని అన్నరు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీలు ఆవిర్భవించి నిరాహార దీక్షలు చేపట్టారని నర్సంపేటలో 736 రోజులు నిరాహార దీక్షలు చేసి చరిత్రలో నిలిచారన్నారు. 1200 మంది ఆత్మబలిదానాలతో పాటు హోరెత్తిన ఉద్యమాలకు బలమిచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణను ఇచ్చిందన్నారు. ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణ దొరల పాలనలో పదేండ్లు మగ్గిందని ఏ ఆకాంక్షలతోనైతే రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నామో ఆ ఆకాంక్షలు నెరవేరలేదని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నియంత పోకడలే కనిపించాయే తప్పా ప్రజలకు కావాల్సిన పాలన అందలేదన్నారు. నీళ్లు, నిధులు నియామకాల కోసం పోరాడి గెలుచుకున్న తెలంగాణలో ఆ పథకాలు అమలు కాలేదన్నారు. పదేళ్ల పాలనపై విసుగు చెందిన ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలనే నమ్మకం ఉందని ఈ హామీలను సాధిచడం కోసం తాము ఎప్పటికి ఉద్యమకారుల పక్షానే నిలుస్తామన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఇళ్ల ఇండ్ల స్థలాలు సైతం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తాను పదవుల కోసం కాదని సమస్యల పైనే దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ సభలో టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, నిట్ ప్రొఫేసర్ వి.రమ, ప్రొఫేసర్ వెంకటనారాయణ, బొనగాని రవీందర్, కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, దార్ల రమాదేవి, సోల్తి సారయ్యగౌడ్, సోత్తి సాయికుమార్, డా.జగదీశ్వర్, డా.గోపాల్, సాంబరాతి మల్లేషం, రామగోని సుధాకర్, గుడిపూడి అరుణ, సోమ రామ్మూర్తి, వాసునాయక్, ఆగబోయిన రవి, గుంటి రాంచందర్‌లతో పాటు పలు మండలాలకు చెందిన జేఏసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారుల ఆటపాటలు సభను ఎంతో అలరించాయి.






## విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం, ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.

హన్మకొండ : హన్మకొండ టౌన్, ఖాజీపేట, దామెర, ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.

వార్త
సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364